www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -75 శనివారం 14 జూన్ 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -8 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts



## సిఎం రేవంత్‌ను కలిసిన సిపిఆర్‌వో మల్సూర్

",జూన్ 13ప్రజావినికిడి, సిఎం రేవంత్ రెడ్డికి కొత్తగా సీపీఆర్వో గా గుర్రం మల్సూర్ నియమితులయ్యారు. గతంలో అనేక కీలక పదవులు నిర్వహించిన మల్సూర్

మిగతావి 2లో

# ప్రమాద స్థలాన్ని పరిశీలించిన మోడీ



- ప్రమాద వివరాలపై అధికారులతో ఆరా
- ప్రధాని వెంట సిఎం భూపేంద్రపటేల్, రామ్మోహన్ నాయుడు
- ఘటనపై విమనాశ్రయంలో అధికారులతో సమీక్ష
- సీటు విరిగి ఎగిరిపడడంతో బతికిపోయా..?
- అంతా క్షణాల్లో జరిగిపోయింది
- ఎలా బతికానో ఆశ్చర్యంగా ఉంది
- మృత్యుంజయుడు రమేశ్ విశ్వాస్ వెల్లడి
- ఆస్పత్రిలో రమేశ్‌ను పరమార్శించిన ప్రధాని మోడీ



**అహ్మదాబాద్,జూన్ 13 ప్రజావినికిడి,** అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బయలుదేరిన ఎయిరిండియా విమానం గురువారం ఘోర ప్రమాదానికి గురైన ప్రాంతాన్ని ప్రధాని మోడీ పరిశీలించారు. ప్రమాద ఘటనలో మొత్తం 265 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ శుక్రవారం అహ్మదాబాద్ చేరుకున్నారు. ఘటనాస్థలానికి వెళ్లి అక్కడి పరిస్థితిని పరిశీలించారు. ప్రమాద వివరాలను అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. ప్రమాదస్థలిలో కేంద్రమంత్రి రామ్మోమన్ నాయుడు, గుజరాత్ సిఎం భూపేందర్ పటేల్ కూడా ఉన్నారు.

మిగతావి 2లో

## ఈ ఏడాది కొత్తగా 571 పాఠశాలలు

# ప్రారంభం

- హెచ్ఎండీఏ, మున్సిపల్ లేఅవుట్లలో పాఠశాలలు ఏర్పాటు
- పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపే తమ లక్ష్యం
- విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి కల్పించేలా బోధన
- అందుకు అనుగుణంగా విద్యా వ్యవస్థలో మార్పులు
- అధికారులతో ఉన్నతస్థాయి సమీక్షలో సిఎం రేవంత్



**హైదరాబాద్,జూన్ 13 ప్రజావినికిడి,** :ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపే తమ లక్ష్యమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం విద్యాశాఖపై సమీక్ష నిర్వహించిన సీఎం రేవంత్.. ప్రతీ విద్యార్థికి నాణ్యమైన అందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. ఇందుకు అవసరమైన మౌలిక వసతులు, ఉపాధ్యాయులకు శిక్షణ, ఇతర సదుపాయాల కల్పనకు ఎంత వ్యయమైనా వెనుకాడేది లేదని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రంలో 20 మంది కన్నా ఎక్కువ పిల్లలున్న గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఈ ఏడాది కొత్తగా

మిగతావి 2లో



## 16న విచారణకు రండి

### - కెటిఆర్‌కు మరోమారు ఎసిబి నోటీసులు

**హైదరాబాద్,,జూన్ 13 ప్రజావినికిడి,** :బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌కు ఏసీబీ మరోమారు నోటీసులు ఇచ్చింది. ఫార్ములా ఈ రేసు కేసుకు సంబంధించి ఈనెల 16న సోమవారం ఉదయం పది గంటలకు విచారణకు హాజరుకావాల్సిందిగా నోటీసుల్లో పేర్కొంది. అయితే ఈ కేసుకు సంబంధించి గత నెల మే 28న విచారణకు హాజరుకావాల్సిందిగా మే 26వ తేదీన కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు పంపింది. అయితే ఆ సమయంలో

మిగతావి 2లో

### తెలంగాణలో మరో ఐదు రోజులు

## భారీ వర్షాలు..!



**హైదరాబాద్,జూన్ 13 ప్రజావినికిడి, :** రాష్ట్రంలో నైరుతి రుతు పవనాలు మళ్లీ చురుకుగా మారాయి. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా వానలు దంచికొడుతున్న సంగతి తెలిసిందే. బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ప్రభావంతో తెలంగాణలో మరో నాలుగు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఈ నెల 14న నిర్మల్, నిజామాబాద్, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి,

మిగతావి 2లో



## సిఎంను కలిసిన కొత్త మంత్రులు

### - అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరిల కృతజ్ఞతలు

**హైదరాబాద్,జూన్ 13 ప్రజావినికిడి, :** మాదిగ సామాజిక వర్గానికి రాష్ట్ర మంత్రివర్గంలో చోటు కల్పించినందుకు సిఎం రేవంత్‌ను కలిసిన పలువురు కృతజ్ఞతలుతెలిపారు. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ఆ సామాజిక వర్గం ఎమ్మెల్యేలు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యేలు మర్యాదపూర్వకంగా కలిసారు. ఇటీవలి మంత్రివర్గ విస్తరణలో అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరిలకు చోటు దక్కింది. అలాగే శాఖలను కూడా కేటాయించారు.

## ఎసిబి నోటీసులు ముమ్మాటికీ

# కక్షసాధింపే...

- యధేచ్ఛగా దర్యాప్తు సంస్థల దుర్వినియోగం
- డైవర్షన్ పాలిటిక్స్ అమలుచేస్తున్న రేవంత్
- ఎక్స్ వేదికగా ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు



**హైదరాబాద్,జూన్ 13 ప్రజావినికిడి, :** ఫార్ములా ఈ కార్ల రేసింగ్ వ్యవహారంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌కు మరోసారి విచారణకు రావాలని నోటీసులు ఇవ్వడం రాజకీయ కక్ష సాధింపే తప్ప మరొకటి కాదని మాజీ మంత్రి, ఆ పార్టీ ఎంఎల్ఎ హరీష్‌రావు ఎక్స్ వేదికగా ఆరోపించారు. తన వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు రేవంత్ రెడ్డి దర్యాప్తు సంస్థలను యథేచ్ఛగా దుర్వినియోగం చేస్తున్నా రని అనడానికి కెటిఆర్‌కు ఇచ్చిన తాజా నోటీసు లే నిదర్శనం అని పేర్కొన్నారు. కాంగ్రెస్ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలు అమలు చేయాలని నిరంతరం ప్రశ్నిస్తున్న కెటిఆర్ నైతిక స్థయిర్యాన్ని దెబ్బతీ సేందుకే రేవంత్ రెడ్డి నోటీసులు పంపించారని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం 18 నెలల పాలనలో డైవర్షన్ పాలిటిక్స్‌ను అమలు చేస్తూ బిఆర్ఎస్‌ను బద్నామ్ చేసేందుకు ప్రయత్నిస్తు న్నారని చెప్పారు. ఎన్ని ప్రయత్నాలు చేసినా రేవంత్ రాజకీయ అరాచకత్వం గెలిచే ప్రసక్తే లేదని, రేవంత్ రెడ్డి డ్రామా, డైవర్షన్ రాజకీయాలు ఇప్పటికే రాష్ట్ర ప్రజలకు అర్థమయ్యాయని పేర్కొన్నారు. ఫార్ములా ఈ రేసింగ్‌తో తెలంగాణ ప్రతిష్ట పెరిగిందని, పెట్టు-బడులు కూడా వచ్చాయని

మిగతావి 2లో

## ఆర్థిక పరిస్థితి ఎలా ఉన్నా

# రైతు భరోసా ఆగదు

- రైతులు రసాయన ఎరువుల వాడకం తగ్గించాలి
- కులగణన చేసి దేశానికి ఆదర్శంగా నిలిచిన రేవంత్ రెడ్డి
- స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటుతుంది
- ఖమ్మం పర్యటనలో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు



**హైదరాబాద్,జూన్ 13 ప్రజావినికిడి, :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉన్నా రైతు భరోసా విషయంలో వెనుకడుగు వేయబోమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరేలా కాంగ్రెస్ కార్యకర్తలు ప్రచారం చేయాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికలపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక వ్యాఖ్యలు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో గెలిచి కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం రఘునాథ పాలెం మండలంలో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు పర్యటించారు. నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి తుమ్మల పాల్గొన్నారు. రేగులచలక, కోయచెలక గ్రామాల్లో సీసీ రోడ్లు బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. అనంతరం రఘునాథపాలెం మండలం కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మంత్రి తుమ్మల పాల్గొని మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కులగణన చేసిన దమ్మున్న నాయకుడు రేవంత్‌రెడ్డి అని అభివర్ణించారు. దేశమంతా పాదయాత్ర చేసి కులగణనకు ఆలోచన చేసిన నాయకుడు రాహుల్ గాంధీ అని కొనియాడారు. ఎస్సీ వర్గీకరణ చేసి మిగతా రాష్ట్రాలకు తెలంగాణ ఆదర్శంగా నిలిచిందని ఉద్ఘాటించారు. దివంగత ప్రధానమంత్రి మ...ంగ్

మిగతావి 2లో

## సిఎం రేవంత్‌ను కలిసిన సిపిఆర్‌వో మల్సూర్

(మొదటి పేజీ తరువాయి)

నాటి కేంద్రమంత్రి వేణుగోపాలాచారి వ్యవ పిఎస్‌గా కూడా పని చేశారు. తనను సిపిఆర్‌వోగా నియమించిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సిఎం మల్సూర్‌ను అభినందించారు. ఇప్పటి వరకు సిపిఆర్‌వోగా పనిచేసిన అయోధ్యారెడ్డి సమాచార కమిషనర్‌గా నియమితులయ్యారు.

## 16న విచారణకు రండి

(మొదటి పేజీ తరువాయి)

కేటీఆర్ అమెరికా పర్యటనలో ఉన్నారు. విదేశీ పర్యటన ముగిసిన తర్వాత విచారణకు హాజరువుతానని ఏసీబీకి మాజీ మంత్రి సమాచారం ఇచ్చారు. దానికి అంగీకారం తెలిపిన ఏసీబీ.. తాజాగా మరోసారి కేటీ-ఆర్‌కు నోటీసులు జారీ చేసింది.

## తెలంగాణలో మరో ఐదు రోజులు భారీ వర్షాలు..!

(మొదటి పేజీ తరువాయి)

నారాయణపేట, గద్వాల్ జిల్లాల్లో అక్కడకక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. 15న జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో, 16, 17 తేదీల్లో ఆదిలాబాద్, కుమ్రం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం జిల్లాల్లో, 18న ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. వర్షాలు కురిసే సమయంలో ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉంది.

## దళితులపై అక్రమ కేసులు దారుణం

### - జైలులో ములాఖత్‌లో పరామర్శించిన ఎంపి కొండా

**హైదరాబాద్,జూన్ 13 ప్రజావినికిడి, :** దళితులపై రేవంత్‌రెడ్డి సర్కారు అక్రమ కేసులు నమోదు చేసి జైళ్లకు తరలించడం అన్యాయమని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ నగర శివారు మైలార్‌దేవ్‌పల్లి పరిధి అత్తాపూర్‌లోని స్థానికులపై పెట్టిన అక్రమ కేసులపై పార్లమెంటు-లో ప్రస్తావించనున్నట్లు- తెలిపారు. మూడు రోజుల క్రితం జంతు కళేబరాలను వాంబే కాలనీలోని దళిత వాడకు తరలిస్తుండగా కొందరు యువకులు అడ్డుకోవడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో పోలీసులు సుమారు 21 మందిని అరెస్టు చేసి చంచల్‌గూడ జైలుకు తరలించారు. ఈక్రమంలో చంచల్‌గూడ జైలులో ఉన్న హిందూ దళిత కార్యకర్తలను కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ములాఖత్ ద్వారా పరామర్శించారు. దళిత వాడలో జంతు వ్యర్థ పదార్థాలను వేసిన వారిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అక్రమ కేసులపై పార్లమెంటులో ప్రస్తావించడమే కాకుండా జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ను కలుస్తామన్నారు

## ఎసిబి కేసుల్లో నిజాలు తేలుద్దామా..?

- లై డిటెక్టర్ పరీక్షకు సిఎం రేవంత్ సిద్ధమా
- ఎక్స్ వేదికగా సవాల్ విసిరిన బిఆర్ఎస్ నేత కెటిఆర్



**హైదరాబాద్,జూన్ 13 ప్రజావినికిడి, :** సీఎం రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసెడింట్ కేటీఆర్ ఫైరయ్యారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా కేటీఆర్ ట్వీట్ చేశారు. ముఖ్యమంత్రి ప్రజల దృష్టి మరల్చేందుకు పూటకో వేషం వేస్తున్నాడు.. రోజుకో కుట్ర చేస్తున్నాడు. ఫార్ములా ఈ రేసు నిర్వహణ కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వం, బ్యాంకు ద్వారా పంపిన 44 కోట్ల రూపాయలు ఇప్పటికీ ఫార్ములా ఈ సంస్థ అకౌంట్ లోనే ఉన్నా, వాటిని వెనక్కి రప్పించడం చేతకాని ముఖ్యమంత్రి మరోసారి ఏసీబీ నోటీసులు పంపాడు. చట్టాలను గౌరవించే పౌరుడిగా, తప్పకుండా సోమవారం ఉదయం 10 గంటలకు ఏసీబీ విచారణకు హాజరవడంతోపాటు-.. విచారణకు అన్నివిధాలుగా సహకరిస్తానని మాటిస్తున్నాను. అయితే, పదేళ్ల క్రితం నోటుకు ఓటు కుంభకోణంలో నోట్లకట్టలున్న నల్లబ్యాగుతో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డ రేవంత్ రెడ్డి కేసు కూడా ఇదే ఏసీబీ పరిధిలో పెండింగ్‌లో ఉంది. ఇద్దరిపై కూడా ఏసీబీ కేసులున్న నేపథ్యంలో.. ఇద్దరిలో దోషులెవరో, నిర్దోషులెవరో తేల్చేందుకు జడ్జి సమక్షంలో లైవ్ టెలివిజన్ సాక్షిగా లై డిటెక్టర్ టెస్టును ఎదుర్కొనే దమ్ము, ధైర్యం ఈ పిరికి ముఖ్యమంత్రికి ఉన్నదా? అని ప్రశ్నించారు. ఓవైపు మీ దివాళాకోరు విధానాలతో రాష్ట్ర ఖజానా ఖాళీ అని ఓ ముఖ్యమంత్రిగా నిస్సిగ్గుగా మీ అసమర్థతను చాటుకుంటున్న ఈ తరుణంలో.. విచారణల కోసం ప్రజాధనాన్ని వృధా చేయడం మానుకుని, వెంటనే లై డిటెక్టర్ టెస్టుకు సీఎం రేవంత్ సిద్ధం కావాలని పేర్కొన్నారు. కేటీఆర్‌కు తాజాగా ఏసీబీ నోటీ-సులు జారీ చేసింది. ఫార్ములా ఈ కారు రేసు కేసులో జూన్ 16న విచారణకు హాజరు కావాలంటూ నోటీసుల్లో పేర్కొంది. ఆ నోటీసులపై కేటీఆర్ స్పందించారు. ఎక్స్ వేదికగా సీఎం రేవంత్‌పై దుయ్యబట్టారు.

## ప్రమాద స్థలాన్ని పరిశీలించిన మోడీ

(మొదటి పేజీ తరువాయి)

అక్క వీరంతా కలియతిరిగి ప్రమాద తీరును పరిశీలించారు. విమానం కుప్పకూలిన ఆనవాళ్లను మోడీ నిశితంగా పరిశీలించారు. ఘటనాస్థలాన్ని పరిశీలించిన తర్వాత మోదీ అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టులో ప్రమాదంపై సమీక్ష నిర్వహించారు. అక్కడి నుంచి నేరుగా అహ్మదాబాద్ సివిల్ ఆసుపత్రికి చేరుకున్నారు. ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడిన ఏకైక విమాన ప్రయాణికుడు విశ్వాస్ కుమార్‌ను ప్రధాని పరామర్శించారు. గాయపడిన ఇతర మెడికోలతోనూ మోదీ మాట్లాడి ధైర్యం చెప్పారు. ఆయన వెంట గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్, కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర హోంమంత్రి హర్ష్ సంఘవి తదితరులు ఉన్నారు. అనంతరం ఈ ప్రమాదంపై మోదీ స్పందించారు. ఇది ఊహించని పెను విషాదమని, బాధిత కుటుంబాల బాధను తాను అర్థం చేసుకోగలనంటూ విచారం వ్యక్తం చేశారు. ఆప్తులను కోల్పోయిన బాధ దీర్ఘకాలం ఉంటుందని, ఆ వేదనను మాటల్లోనే చెప్పలేమని అన్నారు. ఈ విషాద సమయంలో తన ఆలోచనంతా బాధిత కుటుంబాల గురించేనని తెలిపారు. మరోవైపు ఎయిరిండియా ఎండీ, సీఈఓ క్యాంప్‌బెల్ విల్సన్ కూడా ప్రమాదం జరిగిన ప్రాంతానికి వెళ్లి ఘటన జరిగిన తీరును పరిశీలించారు. ఆసుపత్రిలో క్షతగాత్రులను పరామర్శించారు. బ్రిటిష్ హైకమిషన్ అధికారులు కూడా నేడు అహ్మదాబాద్‌కు చేరుకున్నారు. ప్రమాద స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. జాగిలాల సాయంతో మృతదేహాల కోసం శిథిలాల కింద గాలిస్తున్నారు. ఈ ప్రమాద సమయంలో విమానంలో మొత్తం 242 మంది ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారు. వీరిలో 241 మంది ప్రాణాలు కోల్పోయారు. ఒకే ఒక్క ప్రయాణికుడు మృత్యుంజయుడిగా బయటపడ్డారు. గుజరాత్ మాజీ సీఎం, భాజపా నేత విజయ్ రూపాణీ కూడా ఈ ప్రమాదంలో మృతి చెందారు. ఇక, ఈ విమానం బీజే వైద్య కళాశాల మెడికోల వసతి గృహ సముదాయంపై కూలిన సంగతి తెలిసిందే. దీంతో అందులోని 24 మంది మృత్యువాత పడ్డారు. విమానంలో 169 మంది భారత పౌరులు కాగా.. 53 మంది బ్రిటన్‌వాసులు, ఇతర విదేశీయులు ఉన్నారు. అహ్మదాబాద్‌లో చోటుచేసుకున్న ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం యావద్దేశాన్ని విషాదంలో ముంచెత్తింది. టేకాఫ్ అయిన కొద్ది నిమిషాలపై ఏఐ-171 విమానం కుప్పకూలడం తో 241 మంది ప్రాణాలు కోల్పోయారు. జరిగిందేమిటో తెలుసుకునే లోపు అందరి ప్రాణాలు అనంత వాయువుల్లో కలిసిపోయాయి. అయితే ఒక్కరు మాత్రం ఈ ప్రమాదం నుంచి ప్రాణాలతో బయపడి మృత్యుంజయుడుగా నిలిచారు. ఆ భయానక అనుభవాన్ని మీడియాతో పంచుకున్నారు. విమానం కూలిపోయిన భయానక క్షణాలను తలుచుకుని భారత సంతతికి చెందిన 40 ఏళ్ల బ్రిటిష్ పౌరుడు రమేష్ విశ్వాస్ కుమార్ రమేష్ చిగురుటాకులా వణికిపోయారు. ప్రస్తుతం ఆసుపత్రులో ఆయన చికిత్స పొందుతున్నారు. అకస్మాత్తుగా భవంతిలోకి విమానం దూసుకుపోయి పేలిపోయిందని, సెకండ్లలోనే అంతా జరిగిపోయిందని తెలిపారు. తన సీటు సమీపంలో భారీ డ్యామేజ్ జరిగిందని అన్నారు. సీటు ఊడిపోవడం తో పక్కకు పడడంతో తాను బతికానని అన్నారు. అనూహ్య రీతిలో ప్రాణాలతో బయటపడ్డారు విశ్వాస్ కుమార్ రమేశ్. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన.. ప్రమాద క్షణాలను గుర్తుచేసుకున్నారు. విమానం కూలగానే తాను కూర్చున్న సీటు-ఊడి పడిందని, అందువల్లే తాను బతికిబయటపడ్డానన్నారు. నేను విమానం నుంచి దూకలేదు. టేకాఫ్ అయిన కాసేపటికే విమానం ముక్కలైంది. నా సీటు విరిగిపోవడం తో దూరంగా ఎగిరిపడ్డా. అందుకే విమానంలో చెలరేగిన మంటలు నాకు అంటుకోలేదని విశ్వాస్ కుమార్ చికిత్స సమయంలో వైద్యులకు తెలిపారు. ఈ ప్రమాదంలో ఆయన శరీరంపై పలుచోట్ల గాయాలు అయ్యాయి. వాటినుంచి కోలుకుంటున్న ఆయన తాజాగా మీడియాతో మాట్లాడారు. అంతా నా కళ్ల ముందే జరిగింది. ఎలా బతికానో నాకే అర్థం కాలేదు. విమానం కింద పడగానే నేను కూడా చనిపోయానని అనుకున్నా. కళ్లు తెరిచి చూసేసరికి హాస్టల్ భవనం శిథిలాల్లో ఉన్నా. శిథిలాల నుంచి మెల్లగా నడుచుకుంటూ వెళ్లా. మంటల ధాటికి నా ఎడమ చేయికి గాయమైంది' అని విశ్వాస్ తెలిపారు. అహ్మదాబాద్ సివిల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఈ ప్రయాణికుడిని శుక్రవారం ప్రధాని మోదీ పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. విశ్వాస్‌కు ఎలాంటి ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారు. బ్రిటన్‌లో నివాసముంటున్న విశ్వాస్‌కుమార్.. గుజరాత్‌లోని తన కుటుంబానికి కలిసేందుకు వచ్చారు. తిరుగు ప్రయాణంలో ఈ ఘటన చోటు-చేసుకుంది. ప్రమాదం జరిగిన ఎయిరిండియా విమానంలోని 11-ఏ సీటు-లో విశ్వాస్ కుమార్ కూర్చున్నారు. ప్రమాదం అనంతరం రక్తపుమరకలతో నడుచుకుంటూ వచ్చి ఆయన అంబులెన్సు ఎక్కారు. ఆ దృశ్యాలు వైరల్‌గా మారాయి. గురువారం జరిగిన ఈ ప్రమాదంలో విమానంలోని 241 మంది ప్రాణాలు కోల్పోగా.. విశ్వాస్ ఒక్కడే మృత్యుంజయుడిగా బయటపడ్డారు. ఈ ప్రమాదం వల్ల బీజే వైద్య కళాశాల వసతిగృహంలో మరో 24 మంది మృతి చెందారు.

## ఈ ఏడాది కొత్తగా 571 పాఠశాలలు ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

571 పాఠశాలలు ప్రారంభిస్తున్నామని సీఎం తెలిపారు. విద్యార్థులకు భాషా పరిజ్ఞానంతో పాటు- నైపుణ్యాల పెంపునకు వీలుగా విద్యా వ్యవస్థను మార్పు చేయాలని సీఎం రేవంత్ సూచించారు. హైస్కూల్ స్థాయి నుంచే విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి కల్పిస్తే భవిష్యత్‌లో వారు తమకు ఇష్టమైన రంగంలో రాణించే అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు. తెలంగాణలో పట్టణీకరణ వేగంగా సాగుతున్న నేపథ్యంలో విద్యా శాఖ పురపాలక శాఖతో సమన్వయం చేసుకొని హెచ్ఎండీఏ, మున్సిపల్ లేఅవుట్లలో సామాజిక వసతుల కోసం గుర్తించిన స్థలాల్లో పాఠశాలలు ఏర్పాటు చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ- ఇలా వివిధ విభాగాల కింద ఇంటర్మీడియట్ వరకు ఉన్న వివిధ విద్యా సంస్థలను హేతుబద్దీకరించి ప్రతి పాఠశాలలో నిర్దిష్ట సంఖ్యలో విద్యార్థులు ఉండేలా చూడాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. నాణ్యమైన భోజనం, యూనిఫాంలు, పాఠ్య పుస్తకాలు అందిస్తుండడంతో పెద్ద సంఖ్యలో విద్యార్థులు గురుకులాల వైపు మొగ్గు చూపుతున్నారని.. డే స్కాలర్స్‌కూ ఆ పాఠశాలల్లోనే అవన్నీ అందించే విషయంపై అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. పిల్లలకు కుటుంబం, సమాజం ప్రాధాన్యాన్ని వివరించడంతో పాటు- కుటుంబం, సమాజం పట్ల వారి బాధ్యతను తెలియజేసేలా కౌన్సెలింగ్ ఇప్పిస్తే వారు మానసికంగా దృఢంగా తయారవడంతో పాటు- బాధ్యతాయుతమైన పౌరులుగా రాణిస్తారని సీఎం రేవంత్ అభిప్రాయపడ్డారు. అందరికీ విద్యనుచేరువ చేయాలన్న లక్ష్యంతో ఈ ఏడాది కొత్తగా 571 పాఠశాలలు ప్రారంభిస్తున్నామని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించాలని తెలిపారు. విద్యార్థులకు భాషా పరిజ్ఞానంతో పాటు- నైపుణ్యాలు పెంచేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. లేఅవుట్లలో ప్రజల అవసరాల కోసం కోటాయించిన స్థలాల్లో బడులు నిర్మించాలని ఆదేశించారు. గురుకులాల తరహాలో సౌకర్యాల కల్పనపై అధ్యయనం చేయాలని సూచించారు. డేస్కాలర్లకూ భోజనం, యూనిఫామ్, పుస్తకాల సరఫరాపై అధ్యయనం చేయాలని పేర్కొన్నారు. పిల్లలకు కుటుంబం, సమాజంపై బాధ్యత తెలిసేలా కౌన్సిలింగ్ ఇప్పించాలని స్పష్టం చేశారు.

## ఎసిబి నోటీసులు ముమ్మాటికీ కక్షసాధింపే...

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. తెలంగాణ ప్రతిష్ట పెంచినందుకా కెటిఆర్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం నోటిసుల ప్రతాపం..? అని ప్రశ్నించారు. 2000లో చంద్రబాబు ఫార్ములా వన్ కోసం కృషిచేసి నిర్వహించలేకపోయారని, అలాంటిది బిఆర్ఎస్ ప్రభుత్వం,కెటిఆర్ కృషి వల్ల ఫార్ములా వన్ వంటి ప్రతిష్టాత్మక రేస్‌ను భారతదేశానికి అందులోనూ హైదరాబాద్‌కి తీసుకొని వచ్చారని అన్నారు. ఎలక్ట్రిక్ వాహనాల మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌గా తెలంగాణను మార్చేందుకు ఫార్ములా ఈ రేస్‌ను హైదరాబా ద్‌లో నిర్వహించి పెట్టు-బడులను ఆకర్షించారని, అమర్ రాజా వంటి కంపెనీలు పెట్టు-బడి పెట్టేందుకు ముందుకు వచ్చారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందాల పోటీలు నిర్వహించి రాష్ట్ర పరువును, దేశ పరువును మంటకలిపిందని మండిపడ్డారు. అందాల పోటీ-తో లాభం లేదు కానీ రాష్ట్ర పరువు మాత్రం తీశారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపినందుకు, రేవంత్ రెడ్డిని విమర్శిస్తున్నందుకు కెటిఆర్‌కి ఎసిబి నోటీసులు ఇచ్చిందని స్పష్టమవు తున్నదని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ఎన్ని రకాలుగా వేధించినా ఆయన వైఫల్యాలను ఎండగట్టడం మాత్రం బిఆర్ఎస్ ఆపదు అని హరీష్‌రావు స్పష్టం చేశారు.

## అక్రిడేషన్ పాలసీని సరళీకృతం చేయాలి

### ● వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు సంజయ్

**హైదరాబాద్,జూన్ 13 ప్రజావినికిడి, :** తెలంగాణలో జర్నలిస్టుల అక్రిడేషన్ల విధివిధానాలను వెంటనే ప్రకటించి, అర్హులైన వారందరికీ వీలైనంత త్వరగా కార్డులు ఇవ్వాలని వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు సంజయ్ ఉపాధ్యాయ డిమాండ్ చేశారు. అక్రిడేషన్ పాలసీని సరళీకృతం చేయాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం ఏడాది నుంచి ఈ అంశాన్ని తేల్చకపోవడం సమంజసం కాదన్నారు. తెలంగాణ పర్యటనలో భాగంగా శుక్రవారం హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు- చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పటిష్ఠమైన ఇన్సూరెన్స్, ఆసుపత్రులలో ఉచిత చికిత్స, ఆరోగ్య కార్డులు తదితర అంశాలతో పాటు-తెలంగాణ పాత్రికేయుల సమస్యలపై ముఖ్యమంత్రిని కలిసి త్వరలో వినతిపత్రం ఇవ్వనున్నట్లు-సంజయ్ పేర్కొన్నారు. రైళ్లు, విమానాల టికెట్లలో జర్నలిస్టులకు రాయితీ ఇవ్వాలని, టోల్ ఛార్జీలను పూర్తిగా రద్దు చేయాలని తాము పోరాడుతున్నట్లు తెలిపారు. సెప్టెంబరులో దిల్లీలో భారీ ర్యాలీ నిర్వహించి, ఈ అంశాలను ప్రధాని నరేంద్ర మోదీకి విన్నవిస్తామని చెప్పారు. జర్నలిజం ప్రింట్ మీడియా నుంచి మొదలై వివిధ రూపాలకు విస్తరించినందున పాత చట్టాలను సవరించాల్సిన అవసరం ఉందన్నారు. ఆ ప్రక్రియలో పాత్రికేయులకూ భాగస్వామ్యం కల్పించాలని కోరారు. ఎమ్మెల్యేలు, మంత్రులు, గెజిటెడ్ అధికారులకు కల్పించే సౌకర్యాలను జర్నలిస్టులకు వర్తింపజేయాలన్నారు. ప్రస్తుతం దేశంలోని 16 రాష్ట్రాల్లో తమ పాత్రికేయుల సంక్షేమం కోసం కృషి చేస్తున్నామని, దేశంలోని అన్ని రాష్ట్రాల్లో తమ సభ్యులు ఉన్నారని సంజయ్ ఉపాధ్యాయ తెలిపారు. జాతీయ స్థాయిలో బీఎంఎస్‌కు అనుబంధంగా పనిచేస్తున్నామని, త్వరలో నేపాల్‌కు కూడా విస్తరించబోతున్నట్లు- వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డబ్ల్యూజేఐ రాష్ట్ర అధ్యక్షుడు రాణా ప్రతాప్, ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు అనిల్ దేశాయ్, సిద్ధిరెడ్డి శ్రీనివాసరెడ్డి , కార్యదర్శి క్రాంతి, హైదరాబాద్ సిటీ- అధ్యక్షుడు బాలకృష్ణ పాల్గొన్నారు. జాతీయ విద్యా విధానం-2020, మీడియా పాత్ర అనే అంశంపై డబ్ల్యూజేఐ ఆధ్వర్యంలో శనివారం ఉదయం ఉస్మానియా యూనివర్సిటీలో జాతీయ సెమినార్ నిర్వహించనున్నట్లు- డబ్ల్యూజేఐ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు నందనం కృపాకర్ తెలిపారు. సాయంత్రం 5 గంటలకు ఉత్తమ జర్నలిస్టులకు పురస్కార ప్రదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు- చెప్పారు. రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు. జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

## ఆర్థిక పరిస్థితి ఎలా ఉన్నా రైతు భరోసా ఆగదు

(మొదటి పేజీ తరువాయి)

వేల కోట్లు రుణమాఫీ చేస్తే.. తెలంగాణలో రూ. 21 వేల కోట్లు- రుణమాఫీ చేశారని మంత్రి తుమ్మల గుర్తుచేశారు. ఇతర జిల్లాల వారు ఖమ్మంలో నివసించాలనే ఆలోచనలు వచ్చేలా ఖమ్మం నగరాభివృద్ధి జరుగుతోందని తెలిపారు. అధికార పార్టీ వారు సర్పంచ్‌లు.. ఎంపీటీసీ జెడ్పీటీసీలుగా ఎన్నికైతే ప్రజలకు చేరువ కావొచ్చని మంత్రి చెప్పారు. గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్యశ్యామలం చేయడం తన రాజకీయ లక్ష్యమని మంత్రి తుమ్మల ఉద్ఘాటించారు. రైతు సంక్షేమమే ప్రజా పాలన ధ్యేయమని చెప్పారు. పనిచేసే కార్యకర్తలకు పార్టీ పదవుల్లో పెద్దపీట వేస్తామని అన్నారు. ప్రజాభిమానం ఉంటే పదవులు అవే దక్కుతాయని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. రైతుల రుణభారం తగ్గించేందుకు పాత రుణాల మాఫీ పూర్తయ్యిందని మంత్రి తెలిపారు. రైతు బంధు పేరుతో గతంలో అన్ని పథకాలు ఆపేశారు. కానీ ఇప్పుడు అన్నింటినీ ఒక్కొక్కటిగా తీర్చు కుంటూ వస్తున్నాం. ఇప్పటి వరకు రైతుల ఖాతాల్లోకి నేరుగా వెళ్లింది రూ.36,000 కోట్లని వెల్లడిం చారు. విత్తనాల విషయంలో నకిలీ విత్తనాలను అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పా రు. నకిలీ విత్తనాల విషయంలో పీడీ యాక్ట్ అమలు చేస్తామని హెచ్చరించారు. ఎరువుల విషయంలో షిప్ రాకపోవడం వల్ల ఇబ్బందులు వచ్చాయని చెప్పారు. యూరియా వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. అన్ని జబ్బులకూ కారణం యూరియా. కేంద్రానికి కూడా సలహా ఇచ్చాను. యూరియా తగ్గిస్తే మన పంటలకు ప్రపంచ మార్కెట్ లో విలువ పెరుగుతుందని అన్నారు. డ్రై ల్యాండ్ పంటలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్టు-, గతంలో ఇచ్చినట్లే ఇప్పుడు కూడా మద్దతు ఇస్తామని చెప్పారు. తోటలు వేసిన రైతులకు కూడా రైతు భరోసా ఇచ్చే యోచనలో ఉన్నామన్నారు. పెంచిన మద్దతు మొత్తం రూ. 6,000. మునుపు రూ.5,000 ఇస్తే, ఇప్పుడు పెంచాం అని తెలిపారు.పామాయిల్ ఉత్పత్తిపై ప్రాముఖ్యత పెరుగుతోంది. కొణిజర్లలో రిఫైనరీ, సీడ్ గార్డెన్ ఏర్పాటు- అవుతుంది. ఇది దేశంలో ఎక్కడా లేనిది. వచ్చే సీజన్‌కు వెంసూర్, కొణిజర్ల ఫ్యాక్టరీలు సిద్ధం చేస్తాం అని వెల్లడించారు. తెలం గాణలో మినిమం గ్యారెంటీ- ప్రైస్ ఉండాలని కోరారు. దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులతో కలిసి ప్రధానిని కలిసి ఒత్తిడి తీసుకురాగలమని భావిస్తున్నాం అని తెలిపారు. తెలంగాణ వరి ఉత్పత్తిలో టాప్‌లో ఉందని గుర్తుచేశారు. కాళేశ్వరంపై ఈటల రాజేందర్ ఆరోపణలపై స్పందిస్తూ, కమిషన్ రిపోర్ట్ వచ్చిన తర్వాత ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ప్రజాధనం దుర్వినియోగం కాకూడదు, కానీ అభివృద్ధి జరగాలని అన్నారు. అలాగే మార్కెట్ చైర్మన్ నియామకం ఎమ్మెల్యే పరిధిలో జరిగిందని పేర్కొన్నారు.

## మరోమారు భారీగా పెరిగిన బంగారం ధరలు




**హైదరాబాద్,జూన్ 13 ప్రజావినికిడి, :** పసిడి ప్రియులకు బ్యాడ్ న్యూస్.. రాకెట్ వేగంతో దూసుకుపోతున్న బంగారం ధరలు తాజాగా ఆల్ -టైమ్ రికార్డు స్థాయికి చేరుకున్నాయి. శుక్రవారం బంగారం ధరలు భారీగా పెరిగాయి. దీంతో తులం బంగారం ధర లక్ష రూపాయలు దాటింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై రూ.1,950 పెరగగా.. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై రూ.2,120 పెరిగింది. దీంతో హైదరాబాద్ మార్కెట్ లో బంగారం ధరలు ఇలావున్నాయి. హైదరాబాద్ నగరంలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 92,950 చేరుకోగా.. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,01,400కు పెరిగింది. దీంతో తొలిసారి గోల్డ్ రేటు- లక్ష రూపాయలకు చేరుకుంది. ఇక ఎపిలోని విజయవాడ, విశాఖపట్నంలోనూ ఇవే ధరలు కొనసాగుతున్నాయి. వెండి ధరలు కూడా భారీగా పెరిగాయి. కేజీ వెండి ధరపై 1,100 రూపాయలు పెరిగి.. 1,20,000కు చేరుకుంది.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

శనివారం 14 జూన్ 2025

# తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి ని దర్శించుకున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.. శ్రీకాంత్ గౌడ్ కుటుంబం

**పుట్టినరోజు సందర్భంగా తిరుమల శ్రీనివాసుడి ఆశీస్సులు పొందిన**

**నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీకాంత్ గౌడ్..**

**రాజకీయంగా శ్రీకాంత్ గౌడ్ మరింత ఎదగాలని ఆకాంక్షించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్..**



**ప్రజావినికిడి, (శంషాబాద్):జూన్ 13,** శుక్రవారం నాడు కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దర్శన భాగ్యాన్ని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్, నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అనేగౌని శ్రీకాంత్ గౌడ్ కుటుంబ సభ్యులతో కలిసి పొందారు.పుట్టినరోజు సందర్భంగా స్వామి వారిని దర్శించుకోవడం విశేషంగా నిలిచింది.విఐపి దర్శన సమయంలో ఆలయ పండితులు వేద మంత్రాలతో ఆశీర్వచనాలు అందించగా, అనంతరం ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ మాట్లాడుతూ శ్రీకాంత్ గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకొని స్వామి ఆశీస్సులతో ఆయన రాజకీయ జీవితంలో మరింత ఉన్నతస్థాయికి ఎదగాలి" అని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా అనేగౌని శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ "ఇలాంటి పవిత్రమైన సందర్భంలో, ఎమ్మెల్యేతో కలిసి శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉంది.ఇది జీవితంలో మరిచిపోలేని క్షణం అని చెప్పారు.ఈ కార్యక్రమంలో రాజేంద్ర ప్రసాద్ గౌడ్,రవీందర్ రెడ్డి,ఎం.బోజి రెడ్డి,అనేగౌని శ్రీధర్ గౌడ్,చంద్రన్ గుట్ట శ్రీనివాస్,ఎం.ప్రవీణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను కలిసిన శ్రీకాంత్ రెడ్డి..



**ప్రజావినికిడి,(హైదరాబాద్):** తెలంగాణ రాష్ట్రఎస్సీ, ఎస్టీ,వికలాంగుల సంక్షేమ మంత్రి మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను ఏఐసీసీ డేటా,ఐటీ స్టేట్ కో ఆర్డినేటర్ ఎన్ను శ్రీకాంత్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. శుక్రవారం మంత్రి ఆయన క్యాంపు కార్యాలయంలో మంత్రుల సముదాయంలో కలిసి చిరు సత్కారం చేసినట్లు శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.అదే విధంగా ప్రస్తుత రాష్ట్ర ప్రజా ప్రభుత్వ పథకాల పై ప్రజ సంక్షేమ పథకాలను ఎలా జరుగుతున్నాయో, వాళ్ళకు పేదలకు న్యాయం జరిగేలా చేయుటకు చేయవలసిన పనులను,ప్రస్తుత రాజకీయల పైనా చర్చించటం జరిగిందన్నారు.మంత్రి కలిసి వారిలో తెలంగాణ క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ తదితరులు ఉన్నారు.

# మంత్రినిని కలిసిన రాష్ట్ర వడ్డెర సంఘం నాయకులు..



**ప్రజావినికిడి, (హైదరాబాద్):** వడ్డెర సంఘం తెలంగాణ రాష్ట్ర కమిటీ నాయకులు ఎంబిసి కార్పొరేషన్ చైర్మన్ జరిపేటి జైపాల్ అధ్యక్షతన రాష్ట్ర మంత్రి వర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామిని (కార్మిక,గనుల శాఖ) కలిసి పూల బోకెను అందజేసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు.వీరి వెంటె వడ్డెర సంఘం తెలంగాణ లక్ష్యసాధన కమిటీ అధ్యక్షుడు ట్రస్ట్ చైర్మన్ జరిపేటి సత్యనారాయణ రాజు, వడ్డెర సంఘం తెలంగాణ గన్ను దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు ట్రస్ట్ వైస్ చైర్మన్ ఎత్తరి అంతయ్య,వడ్డెర సంఘం ముఖ్య సలహాదారుడు ట్రస్ట్ డైరెక్టర్ ఓర్సు కృష్ణయ్య,మక్కలు పేంటేష్,పల్లపు లక్ష్మీనారాయణ, దండుగుల రాములు, పల్లపు గణేష్, సత్యనారాయణ, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు తన్నీరు వెంకట కృష్ణ, గండికోట కుమార్, బోదాసు నరసింహ, ఓర్సు నరేష్,పల్లపు నాగేష్,పల్లపు సాయి, గండికోట శివ, గండికోట శ్రీనివాసు, గండికోట లక్ష్మి,గోగుల సతీష్,సంపంగి రమేష్,ఎరుగనిండ్ల సాయికృష్ణ, సంజీవరావు,పల్లపు నరేష్,ఒల్లెపు కృష్ణ తదితర నాయకులు పాల్గొన్నారు

# పేద రోగుల సహాయకులకు అన్నదానం



**ప్రజావినికిడి, (నాంపల్లి):** అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, తెలంగాణ నాన్-గెజిటెడ్ అధికారుల కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి డా.సయ్యద్ మాజీదుల్లా హుస్సేని (ముజీబ్) ఆధ్వర్యంలో ఎం.ఎన్.జే క్యాన్సర్ ఆసుపత్రి ఆవరణలో సుమారు 800 మంది పేద రోగుల సహాయకులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఖాజామియా వారి కార్యవర్గం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. టీఎన్జీవోస్ కేంద్ర సంఘం అసోసియేట్ అధ్యక్షుడు,ఎం.సత్యనారాయణ గౌడ్,క్రీడా కార్యదర్శి బోలిగిద్ద శంకర్,హైదరాబాద్ జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు కె.ఆర్.రాజ్ కుమార్,హైదరాబాద్ జిల్లా కార్యదర్శి కుర్రాడి శ్రీనివాస్, కార్యనిర్వాహక కమిటీ సభ్యుడు ముకీమ్ ఖురేషి, టీఎన్జీవో క్యాన్సర్ హాస్పిటల్ యూనిట్ అధ్యక్షుడు బి.శివకుమార్, కార్యదర్శి చంద్రశేఖర్, హైదరాబాద్ జిల్లా ఏపీఆర్ఓ మహ్మద్ వహీద్,మహ్మద్ ముస్తఫా షరీఫ్, మహ్మద్ హబీబ్ చావుష్,నికామ్ నివాస్ మరాఠా సంఘం ఉపదక్షుడు, ఉస్మాన్ అలీ ఉస్మాని, రామకృష్ణ రెడ్డి పాల్గొన్నారు. మీడియాతో డా.ముజీబ్ మాట్లాడుతూ, తల్లిదండ్రుల పేరు మీద వివిధ కార్యక్రమాలు చేస్తున్నందుకు చాలా సంతోషంగా వ్యక్తం చేస్తూ తన కుటుంబ సభ్యులు,స్నేహితులు, తోటి ప్రభుత్వ ఉద్యోగుల సహకారంతో అనేక కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# పుస్తకాలే మన అభివృద్ధి పునాదులు,

## షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..

**గ్రంథాలయానికి ఎమ్మెల్యే చేతులు మీదుగా రూ.25 వేల విలువైన పుస్తకాల వితరణ..**

**ఎమ్మెల్యే శంకర్ కు ధన్యవాదాలు తెలిపిన గ్రంథాలయ కమిటీ చైర్మన్ లయన్ మదన్మోహన్ రెడ్డి..**



ప్రజావినికిడి,(షాద్ నగర్):మంచి పుస్తకాలు మన ఆలోచన పరిధిని పెంచుతాయనీ మంచి ఆలోచనలు కలిగిస్తాయనీ మంచి ఆలోచనలు సమాజంపై మంచి ప్రభావాన్ని చూపుతాయనీ షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు.శుక్రవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో గ్రేడ్ వన్ గ్రంథాలయ శాఖకు స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్వయంగా రూ.25 వేల విలువైన అవసరమైన పుస్తకాలను గ్రంథాలయానికి ఉచితంగాఅందజేశారుగ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ లయన్ మదన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, కాంగ్రెస్ పట్టణ పార్టీ అధ్యక్షుడు కే చెన్నయ్య, రాష్ట్ర గిరిజన విభాగం కోఆర్డినేటర్ రఘునాయక్,గ్రంథాల అభివృద్ధి కమిటీ సభ్యులు తదితరులు హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మీడియాతో మాట్లాడుతూ,

ప్రపంచాన్ని శాసిస్తున్న అభివృద్ధి చెందిన దేశాల్లో పుస్తక పఠనం చేసేవారి సంఖ్య ఎక్కువనీ పఠనం వల్ల ఒత్తిడి దరి చేరదని, ఆయుష్షు పెరుగుతుందని పరిశోధనల్లో తేలిందన్నారు.కానీ నేటి యువత, విద్యార్థులు స్మార్ట్ ఫోన్ మాయలో పడి పుస్తక పఠనాన్ని అటకెక్కిస్తోందనీ కానీ పుస్తకాలు జ్ఞాన ప్రదాతలని,నిజమైన నేస్తాలని తెలుసుకోవాలన్నారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్ మాట్లాడుతూ, పుస్తకాలు చదివే అలవాటున్న వాళ్లలో సామాజిక స్పృహ మెండుగా ఉంటుందనీ పుస్తక పఠనం వల్ల పద సంపద పెరుగుతుందని ప్రముఖ రచయితల అభిప్రాయం అన్నారు. పఠనం వల్ల జ్ఞాపక శక్తి కూడా పెరుగుతుందనీ మెదడు చురుగ్గా పని చేయాలని కోరుకుంటే పుస్తకాలతో స్నేహం చేయాలన్నారు. గ్రంథాలయ చైర్మన్ మదన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ, గ్రంథాలయ అభివృద్ధి కోసం 25 వేల విలువైన పుస్తకాలు ఉచితంగా ఎమ్మెల్యే సొంతంగా అందజేయడం అభినందనీయమని పేర్కొన్నారు.

ప్రపంచంలో అద్భుతాలు చేసిన వారంతా దాదాపు పుస్తకాల ప్రేమికులేనని చరిత్రలో విజయాలు సాధించిన వారంతా పుస్తకాల ప్రియులేనని అన్నారు.సంపన్నుడైన నిరక్షరాస్యుడి కంటే చదువుకున్న పేదవాడు గొప్పవాడని పెద్దలు చెప్తారనీ జ్ఞానాన్ని ఆర్జించడం వ్యక్తి విధి అని తెలిపారు.గ్రంథాల అభివృద్ధి కమిటీ ప్రధాన కార్యదర్శి క్యూసెట్ శ్రీనివాస్ మాట్లాడుతూ,జ్ఞానాన్ని సముపార్జించాలంటే పుస్తకాలు చదవాలనీ పుస్తకాలు,మేగజైన్లు, దిన పత్రికలు ఇలా జ్ఞానాన్ని అందించే అన్నింటిని చదవడం అలవాటు చేసుకోవాలనీ పఠనానికి నిజమైన అర్థం అదే అని మంచి పుస్తకాలనే ఎంపిక చేసుకుని చదవాలనీ మన విజ్ఞానాన్ని పెంచే, నైతికతను ఇనుమడింపజేసే పుస్తకాలను చదవాలన్నారు. నవలలు,కథల పుస్తకాలు,చరిత్ర గ్రంథాలు,శాస్త్ర పరిశోధనలు,జీవిత చరిత్రలు ఇలా వివిధ అంశాలకు సంబంధించిన పుస్తకాలను తరచూ చదవాలనీ కోరారు.

ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ లయన్ మదన్మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి క్యుసెట్ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు నక్క బాలరాజ్,వీరేశం, కోశాధికారి రవి గౌడ్, సహాయ కోశాధికారి కత్తి చంద్రశేఖర అప్ప, జాయింట్ సెక్రటరీ చంద్రశేఖర్,డైరెక్టర్లు శివరాములు యాదవ్, ఆలోని పల్లి రాజు,రవి నాయక్,జుట్టు అనిల్, కృష్ణారెడ్డి,అనిల్ యాదవ్, సింగపాగ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల తిరుపతి దేవస్థానం వారి హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో జానంపేట ఆంజనేయ స్వామీ దేవాలయంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు..



**ప్రజావినికిడి,(షాద్ నగర్):** మున్సిపాలిటీలోనీ జానంపేట ఆంజనేయ స్వామి దేవాలయంలో తిరుమల తిరుపతి దేవస్థానం వారి హిందూ ధర్మప్రచార పరిషత్ మహబూబ్ నగర్ ఇంచార్జ్ రామాచారి ఆధ్వర్యంలో నాలుగు రోజుల కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం కుంకుమార్చన కార్యక్రమం పెద్దఎత్తున నిర్వహించారు. నాలుగు రోజుల పాటు రామాయణం మహాభారతం భగవద్గీత కుంకుమార్చన కార్యక్రమం అలాగే ఉపన్యాసం జానంపేట ఆంజనేయస్వామి భజనమండలి మరియు బ్రహ్మంగారి భజనమండలి వారిచే భజన కీర్తనలు నిర్వహించడం జరిగింది.ఈయొక్క కార్యక్రమంలో స్త్రీలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కానుగు అంతయ్య,నక్క నర్సింహులు,నర్సింహ అయ్యగారు జంగం మల్లేశ్,భూషం శ్రీను,గుళ్లపల్లి జగన్ , భూషం శ్రీను,కొండే గోపాల్,నందిగామ శ్రీను,వీరాచారి,జుట్టు బాలరాజ్,చెట్ల జంగయ్య తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




# ఆర్టీసీ ఒక్క జేఏసీగా ఏర్పడుతాం..

**ప్రజావినికిడి, (ముషీరాబాద్):** ఆర్టీసీ సంఘం నాయకులంతా కలిసి ఒక్క జేఏసీగా ఏర్పడుతామని ఆర్టీసీ సంఘం జేఏసీ నాయకులు స్పష్టం చేశారు.సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నందు ఉన్న అన్ని యూనియన్ల ప్రతినిధులు సమావేశమై అంతా కలిసి ఒక్కతాటి మీద నడవాలని, నిర్ణయానికి రావడం జరిగింది.తిరిగి ఈనెల 24వ తారీఖున సమావేశమై ఒకే ఒక్క జేఏసీగా ఏర్పడి,పూర్తిస్థాయిలో కమిటీని ఏర్పాటు చేసుకొని సంస్థ పరిరక్షణ కార్మికుల శ్రేయస్సుకై పోరాటం చేయాలని నిర్ణయించడం జరిగిందని పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

# కొత్తకోట లో ఇందిరమ్మ ఇండ్ల పండుగ..

**మండలం,టౌన్ కు 660 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు..**

**గతంలో నిర్మించిన ఇందిరమ్మ ఇల్లే నేటికీ కనిపిస్తాయి. -ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇళ్లు.ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి..**





**ప్రజావినికిడి, (కొత్తకోట):**పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని అందుకు ఇల్లు లేని ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ మంజూరు అందజేయడం జరుగుతుందని. దేవరకద్ర శాసన సభ్యులుజిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) కొత్తకోట మండల కేంద్రంలో బీపీఆర్ ఫంక్షన్ హాల్ లో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగాఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరికి రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు.గత ప్రభుత్వం రెండు పడకగదులను నిర్మించి ఇస్తామని పేదలను మోసం చేసిందన్నారు. మండలంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రభుత్వం సుమారుగా రూ.33 కోట్లను ఖర్చు చేస్తుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామన్నారు. దశాబ్దల క్రితం గ్రామాల్లో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లులే నేటికి కనిపిస్తున్నాయని, భారాస ప్రభుత్వం ఒక్కరికి కూడా ఇంటిని ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ప్రతి హామీని నేరవేరుస్తుందన్నారు. 2440 రేషన్ కార్డులు జారీ చేశామన్నారు. రైతుల రుణమాఫీ కోసం ఇప్పటికి వరకు రూ.300 కోట్లను రైతుల ఖాతలో జమ చేశామని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులుతదితరులు పాల్గొన్నారు.

## బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ అభివృద్ధి సమస్యల పరిష్కారానికి నిధులు మంజూరు చేయాలి..

### స్థానిక కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి..

### జోనల్ కమిషనర్ కు వినతిపత్రం..



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**
శుక్రవారం రోజు జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ఐఎఎస్ గజిహెచ్ఎంసి క్యాంపు కార్యాలయంలో బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి డివిజన్ అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చేయాలని వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోనిటీచర్స్ కాలనీ ఫేస్ 2 లో నూతన ఓపెన్ జిమ్ పరికరాలను పిల్లల ఆట పరికరాలను ఏర్పాటు చేయాలని రంగా రెడ్డి కాలనీ లో నూతన రోడ్ల నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయాలని సాహెబ్ నగర్ స్మశాన వాటికలో వీధి దీపాలు,ప్రహరీ గోడ, నూతన రంగులుతో అభివృద్ధి చేయాలని.డివిజన్ పరిధిలోని బృందావన్ మెడోస్,శ్రీ శ్రీనివాస కాలనీ, సౌభాగ్యనగర్,జక్కిడి కాలనీ లో నూతన రోడ్లు,వీధి దీపాలు, భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్ నిర్మించాలని బృందావన్ మెడోస్ అలాగే మైల్ స్టోన్ డెవలపర్స్ కాలనీ లో ఓపెన్ జిమ్ పరికరాలను అదేవిధంగా పిల్లల ఆట పరికరాలను ఏర్పాటు చేయాలని.ఎన్జీవోస్ కాలనీ అలాగే సచివాలయ నగర్ లో జరుగుతున్న ఉమెన్స్ థీమ్ పార్కులో ఓపెన్ జిమ్ పరికరాలను,పిల్లల ఆట పరికరాలను, ప్రహరి గోడకు ఫెన్సింగ్ మరమ్మతులు ఓపెన్ నాల నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయాలని. సచివాలయ నగర్ కాలనీ లో పలు నూతన రోడ్లు నిర్మాణం చేపట్టాలని.లుమిని ఎలైట్స్, మారుతి నగర్, పివిఆర్ కాలనీ, విజయనగర్, బృందావన్ మెడోస్, గాయత్రి నగర్ బ్యాంక్ కాలనీ,శ్రీ గాయత్రి నగర్,మహాలక్ష్మి నగర్,గాయత్రీ నగర్ బ్యాంక్ కాలనీ ఫేస్ 4, భవాని ఎంక్లేవ్ కాలనీలనీ పార్కు స్థలాలకు ప్రహరీ గోడలు నిర్మించాలని.ఆఫీసర్స్ కాలనీ లోనీ శ్రీ ఎల్లమ్మ తల్లి దేవాలయం నుంచి సామా నగర్ మెయిన్ రోడ్డు వరకు నూతన రోడ్డు నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయాలని జోనల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేయడం జరిగింది.

## వనస్థలిపురం డివిజన్ పరిధిలోని పలు కాలనీ సమస్యల పైన పర్యటించిన ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి..



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్ )**
శుక్రవారం రోజు ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి వనస్థలిపురం డివిజన్ పరిధిలోని ప్రశాంత్ నగర్ నందు డ్రైన్స్ ఔట్ లేట్ సమస్యల గురించి నాయకులు,కాలనీవాసులచే పర్యటించారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ,ఇట్టి ప్రశాంత్ నగర్ కాలనీ నందు సుధీర్ రెడ్డి చొరవతో అన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేయించుకోవడం జరిగింది అని గుర్తు చేశారు.కేవలం ఒక రోడ్డు నందు ఎత్తుపల్లాలు సరిలేకపోవడంతో డ్రైన్స్ ఔట్ లేట్ లేక చిన్నపాటి వర్షానికి వర్షపునీరు నిల్చుండడం జరుగుతుంది అని గుర్తు చేశారు.కావున అట్టి డ్రైన్స్ సమస్యలు పరిష్కారం చేయాలని కోరారు.దానిలో భాగంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ,ఇట్టి రోడ్డు వెనుక ఒక ప్రైవేటు స్థలం ఉన్న నేపథ్యంలో అట్టి స్థల యజమానులను పిలిపించి నూతన డ్రైన్స్ నిర్మాణ పనులకు వారిని ఒప్పించి తగు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు.దానికి కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి,డివిజన్ భారస అధ్యక్షులు చింతల రవికుమార్,మిట్ట రామ్మోహన్ కాలనీవాసులు బాలజీనాథ్,కరుణాకర్ రెడ్డి,గోపాల్ రెడ్డి,యుగంధర్ రెడ్డి,పద్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వేస్ట్ పేపర్ లా మిగలొద్దు..
# ప్లాస్టిక్ బాటిల్లా పారేయొద్దు..

### మీ పిల్లల చదివే మీ భవిష్యత్తు.చెత్త సేకరించే కార్మికులకు అవగాహన..

### వారి భవిష్యత్తు తీర్చిదిద్దేందుకు కృషి. -డిస్టిక్ కన్స్యూమర్ కమిషనర్ మీడియేటర్ డి.గోపాల్ నారాయణ..



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**ప్రభుత్వ పాఠశాలల్లో వారి పిల్లలను చదివించేందుకు కృషి..
ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి.
ఉదయాన్నే లేస్తారు.ఓసంచి భుజాన వేసుకుంటారు.చెత్త కాగితాలు,ప్లాస్టిక్ బాటిల్లు ఏరుకుంటారు.వాటిని అమ్మితే వచ్చిన సొమ్ముతో తమ పిల్లలను పోషించుకుంటారు. ఇది కొందరి జీవితం చివరికి వీళ్ళ పిల్లలు కూడా చదువు సంధ్య లేకుండా తల్లిదండ్రులని అనుసరిస్తుంటారు.ఈ దుర్గతి పోవాలని వారి పిల్లల జీవితాల్లో అక్షరపు వెలుగులు రావాలని ఓ అడుగు ముందుకు వేశాడు డిస్టిక్ కన్స్యూమర్ మీడియేటర్ డి. గోపాల్ నారాయణ. ఇందులో భాగంగా వారి పిల్లల చదువులపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చాలని కోరుతూ,ప్రభుత్వ పాఠశాలలలో నిరుపేద పిల్లలకు ఉండే సదుపాయాల గురించి వారికి తెలియజేశారు. విద్యార్థుల చదువుల కోసం ప్రభుత్వం ఉచితంగా వసతి గృహాలను ఏర్పాటు చేసిందని వివరించారు.వారికి ఉచిత భోజనం, పుస్తకాలు, యూనిఫామ్ వంటివి కూడా ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు.విద్యార్థులు పరిశుభ్రతను పాటించాలని, వారి తల్లిదండ్రులు కూడా చెత్తచెదారాలు ఏరుకునేటప్పుడు మాస్కులు విధిగా ధరించాలని సూచించారు.ఇలాంటి నిరుపేదలకు చేయూతను అందించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.

### వారిని గూటికి చేర్చండి..

కాగితాలు ఏరుకుంటూ,ప్లాస్టిక్ బాటిళ్లు,సీసాలు సేకరించి అమ్ముకునే కుటుంబాలన్నీ ఊరి శివారులలో ప్రభుత్వ స్థలాలలో చిన్న చిన్న గుడిసెలు వేసుకుని జీవనం సాగిస్తున్నారని గోపాల్ నారాయణ వివరించారు.వారికి సహృదయంతో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసే అంశాన్ని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దృష్టికి తీసుకువెళ్లనున్నట్లు ఆయన వివరించారు. అదేవిధంగా వీరి ఆరోగ్యం కోసం వైద్య శిబిరాలు



కూడా నిర్వహించాలని ప్రభుత్వాన్ని,ప్రభుత్వ ఆసుపత్రుల నిర్వాహకులను ఆయన కోరారు. నిత్యం చెత్తాచెదారాల మధ్య తిరిగే ఇలాంటి వారికి సీజన్ రోగాలు వ్యాపించే అవకాశం ఎక్కువగా ఉంటుందని,దానిని దృష్టిలో ఉంచుకొని వీరికి వైద్య సేవలు అందించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం పాఠశాలలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో విద్యార్థులను పాఠశాలల దిశగా నడిపించేందుకు ఈ మేరకు కృషి చేస్తున్న గోపాల్ నారాయణ అభినందనలు అందుకుంటున్నారు.

## విద్యార్థులు చక్కగా చదువుకొని భవిష్యత్తులో గొప్పగా ఎదగాలి..

### విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించడం పూర్వజన్మ సుకృతం..

### షాద్ నగర్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ నడి కూడా సరిత యాదగిరి యాదవ్..



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**విద్యతోనే విద్యార్థుల భవిష్యత్తులో అంధకారం తొలగిపోతుందని, మంచి చెడుల గురించి విచక్షణ జ్ఞానం పెరుగుతుందని, ఇతరుల పట్ల గౌరవంగా మెలగడం సాధ్యమవుతుందని, నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని షాద్ నగర్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ నడి కూడ సరిత యాదగిరి యాదవ్ అన్నారు. షాద్ నగర్ మున్సిపల్ పరిధిలోని 22 వ వార్డు రతన్ కాలనీలోని పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సుధాకర్ ఏర్పాటుచేసిన విద్యార్థులకు అక్షరాభ్యాసం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా స్థానిక మాజీ కౌన్సిలర్ సరిత యాదగిరి యాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలకు చెందిన బాల బాలికలకు నేడు అక్షరాభ్యాసం చేయించడం చాలా సంతోషంగా ఉందని, నా పూర్వజన్మ సుకృతమని అన్నారు. విద్యార్థులు చక్కగా చదువుకొని తమ తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకొొచ్చి, భవిష్యత్తులో గొప్పగా బతకాలని ఆమె ఆకాంక్షించారు. అక్షరాభ్యాస కార్యక్రమం పండుగ వాతావరణంలా జరిగిందని, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ



హయాంలో ప్రభుత్వ పాఠశాలలో సౌకర్యాలు మెరుగయ్యాయని నడికుడ సరిత యాదగిరి యాదవ్ అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్,అంజు బై టీచర్,సమంత టీచర్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు విద్యాసౌభాగ్యం.

### విద్యార్థులకు అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొన్న మాజీ జడ్పీటీసీ విశాల శ్రవణ్ రెడ్డి.

### మాజీ జడ్పీటీసీ విశాల శ్రవణ్ రెడ్డి చేతుల మీదుగా పాఠ్యపుస్తకాలు, నోటుబుక్స్, యూనిఫార్ముల పంపిణీ..





**ప్రజావినికిడి,(కేశంపేట):**
సమాజ అభివృద్ధికి మూలం విద్యేనని నమ్మే ప్రముఖ ప్రజాప్రతినిధి,మాజీ జడ్పీటీసీ విశాల శ్రవణ్ రెడ్డి కేశంపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గురువారం నిర్వహించిన ప్రత్యేక విద్యా కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగావిద్యార్థులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థుల శిక్షణా సాధనాలైన పాఠ్యపుస్తకాలు, నోటుబుక్స్,అలాగే స్కూల్ యూనిఫార్ములు ఉచితంగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఉత్సాహం నింపింది. పాఠశాల ఆవరణ మొత్తం పండుగ వాతావరణాన్ని తలపించడంతో, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయ సిబ్బంది ఆనందాన్ని వ్యక్తం చేశారు.
ఈ సందర్భంగా విశాల శ్రవణ్ రెడ్డి మాట్లాడుతూ, విద్య ఎవరికి అయినా పునాదని.ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు విద్యార్థులు ఎక్కువగా వెనుకబడిన తరగతులకు చెందిన వారని ఆమె అన్నారు. వారు బాగుపడాలి అంటే పాఠ్య వనరులు, ప్రోత్సాహం,తగిన శిక్షణ అవసరమని ఆమె అన్నారు.ఈ చిన్నపాటి కృషి వారి భవిష్యత్ నిర్మాణానికి కొంత తోడ్పడాలని నా ఆశ అని ఆమె తెలిపారు.చిన్నారి హక్కు చదువు అని, చదువు వృద్ధికి అడ్డుగా ఉండకూడదు. అని పేర్కొన్నారు.
అలాగే, ప్రభుత్వ పాఠశాలల్లోని పరిస్థితులు మెరుగయ్యాయని, ఉపాధ్యాయుల కృషిని గుర్తించాల్సిన అవసరం ఉందని అన్నారు.ప్రతిఒక్కరు ఒక అడుగు వేస్తేనే సమాజం ముందుకు సాగుతుందని ఆమె అన్నారు.రాజకీయ నాయకులు కేవలం పదవుల్లో మాత్రమే కాకుండా,పదవికి ముందు మరియు తరువాత కూడా సేవా దృక్పథంతో ఉండాలి అంటూ సమాజ సేవ పట్ల తన అంకితభావాన్ని వ్యక్తపరిచారు.
ఈ కార్యక్రమంలో ఏంఈఓ చంద్ర శేఖర్, ఇంచార్జీ ఎంపిడిఓ కిష్టయ్య, క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు విద్యావతి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, ఉపాధ్యాయులు సీతారామ్,అపర్ణ, స్వప్న, లోకేశ్వరి, మాజీ సర్పంచులు శ్రీధర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, నాయకులు కర్ణాకర్ రెడ్డి,అనసూయ, ఐసీడీఎస్ సూపర్ వైజర్ దివ్య సింగ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి విద్యావతి, అంగన్వాడీ టీచర్లు, విద్యార్థులతల్లిదండ్రులు,గ్రామ పెద్దలు,విద్యా సంరక్షణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. విద్యార్థులు కూడా వారి భావోద్వేగాలను పంచుకుంటూ మాజీ జడ్పీటీసీ విశాల శ్రవణ్ రెడ్డి గారిని కృతజ్ఞతలతో సత్కరించారు.



## నూతన సీసీ రోడ్డు నిర్మాణం పనులను పరిశీలించిన కార్పొరేటర్ పవన్ కుమార్..

**ప్రజావినికిడి,(కొత్తపేట):**శుక్రవారంరోజు కొత్తపేట డివిజన్ లోని మోహన్ నగర్ కాలనీలో 52 లక్షల రూపాయలతో వేస్తున్నటువంటి వర్షపు మురుగు నీటి కాలువ నూతన సీసీ రోడ్డు నిర్మాణం పనులను పరిశీలించిన కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్అనంతరం సీసీ రోడ్డు నిర్మాణం పనుల్లో నాణ్యత పాటించాలని ఎటువంటి లోపం లేకుండా సరైనటువంటి లెవెల్స్ చూసుకోవాలని కాలనీ వాసులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉండేలా చూడాలని అధికారులు షరీఫ్ వర్క్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు కు తెలియజేశారు. ఈ పరిశీలనలో కాలనీ వాసులు వినోద్ కుమార్,ప్రవీణ్, ప్రసాద్,రాజశేఖర్, రామ్ రెడ్డి,నాయకులు సుందర్ నారాయణ, తోట మహేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందచేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి..





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
సీఎంఆర్ఎఫ్ చెక్కులను షాద్ నగర్ లోని తన కార్యాలయంలో లబ్ది దారులకు స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అందచేశారు.షాద్ నగర్ లోని నందిగామ మండలనికి సబ్జ పద్మమ్మ,వాల్కె రమేష్,కొత్తూరు మండలనికి చెందిన యండి ఖాదర్, ఫరూకనగర్ మండలనికి చెందిన సయ్యద్ రసూల్,శ్రీనివాస్ గూడెం ప్రవీణ్,జంగయ్య సింగప్ప,పాత్లావత్ నీల,కొందుర్గు చౌదరిగూడ మండలానికి చెందిన బి చెన్నయ్య,డబ్బు మల్లేష్,బుట్ట రాము, మూడవత్ బామిని,నర్వ మండలానికి చెందిన చిన్న కాశిమ్, వెంకట్రాములు గౌడ్,మరికల్ మండలానికి చెందిన పి.రంగన్న,జనార్ధన్ రెడ్డి లకు సీఎంఆర్ఎప్ చెక్కులు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అందచేశారు,ఈ కార్యక్రమం లో
ఫరుక్ నగర్ మాజీ వైస్ ఎంపిపి మాచారం మౌనిక హరిక్రిష్ణ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు మాజీ జడ్పీటీసీ తనయుడు రామకృష్ణ,పాపిరెడ్డి గూడ మాజీ సర్పంచ్ తాండ్ర విష్ణు వర్ధన్ రెడ్డి,జిల్లేడు మాజీ సర్పంచ్ బాబురావు,మహాదేవపూర్ రవీందర్ రెడ్డి,అప్పా రెడ్డి గూడ మాజీ సర్పంచ్ జెకే నర్సిములు,అడ్డు అజాజ్,దర్గా రామచంద్రయ్య,మాజీ సర్పంచ్ జనార్ధన్ గౌడ్,మాజీ సర్పంచ్ వెంకటేష్,దర్గా రామచంద్రయ్య,మాజీ డిప్యూటీ సర్పంచ్ నర్సింలు గౌడ్,దత్తయి పల్లి మాజీ ఉపసర్పంచ్ ప్రవీణ్ రెడ్డి,మాజీ లైబ్రరీ వైస్ చైర్మన్ అందే మహేశ్వర్,రవీందర్ గౌడ్, శేఖర్, రమేష్ నాయక్ ,రవి, హరినాయక్ ,నర్సింలు ,శ్రీశైలం నవీన్ పటేల్,డబ్బు శ్రీను, చంద్రయ్యా,బి. చెన్నయ్య,పెరుమాళ్ రెడ్డి,బుట్ట బాలరాజు. ఉప్పర్ సత్యం తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ లో సిపిఐ ఆఫీస్ లో ముఖ్య కార్యకర్తల సమావేశం..



**ప్రజావినికిడి,(రాజేంద్రనగర్):**భారత జాతీయ మహిళా సమాఖ్య సమావేశం,రంగారెడ్డి జిల్లాలోని రాజేంద్రనగర్ లో సిపిఐ ఆఫీస్ లో ముఖ్య కార్యకర్తల సమావేశం ఈ సమావేశానికి, అధ్యక్షత వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల వహించారు. ఈ సమావేశంలో జిల్లాలోని 9 మండలాలు పాల్గొనడం జరిగింది భారత జాతీయ మహిళా సమాఖ్య, మండల మహాసభలు జరపాలని అట్లాగే మండల మహాసభలు పూర్తయిన తర్వాత ఈ నెల ఆఖరిలోగా జిల్లా మహాసభ జరపాలని ఈసమావేశంలో మాట్లాడుకోవడం జరిగింది.ఈ సమావేశంలో మాట్లాడుతున్న రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి పై మీద మాట్లాడుతూ, తమ తమ మండలాల మహాసభ అయిపోయి ఉంటే సమావేశాలు ఏర్పరచుకోండి కానీ ఎడల మహాసభ జరుపుకోవాలని చెప్పడం జరిగింది ఈ సమావేశంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు కే.అరుణ ఉపాధ్యక్షులు లక్ష్మిరెడ్డి కమల అట్లాగే,సహాయ కార్యదర్శులు వి. నవనీత యాదమ్మ, లలిత వెంకటమ్మ ఎల్లమ్మ చందన,విజయలక్ష్మి లక్ష్మి తదితరులు పాల్గొనడం జరిగింది.

# 23 నుంచి తొలి అడుగు

**కూటమి ఏడాది సుపరిపాలనపై ఇంటింటి ప్రచారం.. ప్రజల్లోకి వెళ్లి అమలు చేసిన పథకాలను వివరించండి**

**ప్రత్యర్థి పార్టీలు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టండి**

**ఏడాదిలోపే ముఖ్యమైన పథకాలన్నీ అమలు: సీఎం -టీడీపీ నేతలు, కార్యకర్తలతో టెలీకాన్ఫరెన్స్**

అమరావతి **జూన్ 13 ప్రజావినికిడి, :**
కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా సుపరిపాలనలో 'తొలి అడుగు' కార్యక్రమం నిర్వహించాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారు. ఈ నెల 23నుంచి నెల రోజుల పాటు ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని టీడీపీ శ్రేణులను ఆదేశించారు. పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ముఖ్యనేతలు, గ్రామస్థాయి కార్యకర్తలతో శుక్రవారం ఆయన టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఏడాదిలో ప్రభుత్వ కార్యక్రమాలు, అమలు చేసిన పథకాలను ఇంటింటికీ తిరిగి వివరించాలని సూచించారు. ఇందులో లీడర్ నుంచి కేడర్ వరకూ ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ప్రచారం చేసే విషయంలో పోటీ పడాలని నిర్దేశించారు. 'మొదటి ఏడాది ఏం చేశామో చెప్పడంతో పాటు ప్రత్యర్థి పార్టీలు మనపై చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలి. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం 'తల్లికి వందనం' అమలు చేశాం. ఎంతమంది పిల్లలు ఉన్నా పథకం వర్తింపజేస్తున్నాం. 67.27లక్షల మంది విద్యార్థులకు రూ.10వేల కోట్లు విడుదల చేశాం. తల్లుల ఖాతాలో రూ.13వేలు, పాఠశాల అభివృద్ధికి రూ.2వేలు కేటాయిస్తున్నాం. గత



ప్రభుత్వం 42లక్షల మందికే ఇస్తే వారికంటే ఘనంగా మన ప్రభుత్వం 25లక్షల మందికి అదనంగా పథకాన్ని అమలు చేస్తోంది. వారు చేసిన ఖర్చు రూ.5,540 కోట్లు అయితే మన ప్రభుత్వం చేసే ఖర్చు రూ.8,747కోట్లు. ఒకటో తరగతి, ఇంటర్ ఫస్టియర్ విద్యార్థులను కలుపుకుంటే ఇది రూ.10వేల కోట్లకు చేరుతుంది. తల్లికి వందనం నిధుల విడుదలపై తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఒక పథకానికి ఇన్ని వేల కోట్లు ఒకేసారి విడుదల చేయడం ఒక చరిత్ర. ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులున్నా ముఖ్యమైన పథకాలన్నింటినీ ఏడాదిలోపే అమలు చేస్తున్నాం.
ఇంత చేస్తున్నా బుద్ధి, జ్ఞానం లేకుండా వైసీపీ వారు ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారు. కార్యకర్తలు, నాయకులు ఎన్నికల ముందు సూపర్-6, మేనిఫెస్టో, బాబు ష్యూరిటీ- భవిష్యత్తు గ్యారెంటీ గురించి ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. వాటిని కూటమి ప్రభుత్వం అమలు చేసి చూపిస్తోంది. ఇదే విషయాన్ని ప్రజలకు చెప్పండి. పార్టీ సంస్థాగత కమిటీలు పూర్తి చేయాలి. పార్టీ కోసం కష్టపడే వారికి అవకాశం కల్పించాలి. జూలై నుంచి కార్యకర్తలు, నేతలకు నాయకత్వ శిక్షణ శిబిరాలు నిర్వహిస్తాం. కార్యకర్తలను నాయకులుగా తీర్చిదిద్దుతాం. విశాఖపట్నంలో 21న ప్రపంచ యోగా దినోత్సవాన్ని 5లక్షల మందితో నిర్వహిస్తున్నాం. అదే రోజున రాష్ట్రవ్యాప్తంగా 2కోట్ల మందిని యోగాలో భాగస్వాములను చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం' అని చంద్రబాబు అన్నారు. ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా పలువురు చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఫార్ములా ఈ నోటీసుల పేరిట జోకర్‌లా సీఎం రేవంత్ నాటకాలు

**దమ్ముంటే లైడిటెక్టర్ పరీక్షకు రావాలి: కేటీఆర్**



**హైదరాబాద జూన్ 13 ప్రజావినికిడి, :** పరిపాలన చేతకాని సీఎం రేవంత్‌రెడ్డి ఫార్ములా ఈ నోటీసుల పేరిట జోకర్‌లా నాటకాలాడుతున్నారని, హామీలు అమలు చేయలేక ప్రజలదృష్టిని మళ్లించేందుకే పూటకోవిధంగా కుట్రలు చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్‌ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ఫార్ములా ఈ రేసు కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం హెచ్ఎండీఏ అధికారిక బ్యాంకు ఖాతా నుంచి పారదర్శకంగా పంపిన రూ.44 కోట్లు ఇప్పటికీ ఫార్ములా ఈ సంస్థ ఖాతాలోనే ఉన్నాయని పేర్కొన్నారు. తనకు ఎన్నిసార్లు నోటీసులు ఇచ్చినా, విచారణ పేరుతో సాగదీసినా ప్రయోజనం లేదన్నారు.. పదేళ్లకిందట నోటుకు ఓటు కుంభకోణంలో నోట్లకట్టలున్న నల్లబ్యాగుతో రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డ రేవంత్‌రెడ్డి కేసుకూడా ఇదే ఏసీబీ పరిధిలో పెండింగ్‌లో ఉందన్న విషయం గుర్తుంచుకోవాలని పేర్కొన్నారు.ఇద్దరిపైకూడా ఏసీబీ కేసులున్న నేపథ్యంలో.. తామిద్దరిలో దోషులెవరో, నిర్దోషులెవరో తేల్చేందుకు సిట్టింగ్ జడ్జి సమక్షంలో టీవీ లైవ్‌లో లై డిటెక్టర్ పరీక్షకు తనతోపాటు దమ్ముంటే రేవంత్‌రెడ్డి కూడా సిద్ధం వాలని సవాల్ విసిరారు. తాజాగా ఏసీబీ నోటీసు వచ్చిందన్న కేటీఆర్.. సోమవారం ఉదయం 10 గంటలకు ఏసీబీ విచారణకు హాజరై అన్నివిధాలుగా సహకరిస్తానన్నారు. చిల్లర చేష్టలతో కక్షపూరిత రాజకీయాలు చేస్తున్న దద్దమ్మ రేంత్‌రెడ్డిని, అసమర్థ కాంగ్రెసను వదిలిపెట్టేదిలేదని, వెంటాడుతూనే ఉంటామని ఆయన హెచ్చరించారు. యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని శుక్రవారం కేటీఆర్ పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యం మెరుగ్గానే ఉందని, సర్జరీ తర్వాత కోలుకుంటున్నట్లు పల్లా ఆయనకు వివరించారు.

# తల్లికి వందనంపై దుష్ప్రచారాలు



**విజయవాడ జూన్ 13 ప్రజావినికిడి, :** తల్లికి వందనంలో రూ.13వేలు ఇచ్చి రూ.2వేలు తన ఖాతాల్లో పడ్డాయన్న వైకాపా నేతల ఆరోపణలపై మంతరి లోకేశ్ ఘాటుగా స్పందించారు. వీటిపై తీవ్ర పరిణామాలు తప్పవని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ హెచ్చరించారు. రూ.2వేలు నా ఖాతాలో పడినట్టు రుజువు చేయాలి, లేకుంటే క్షమాపణ చెప్పి.. ప్రకటన ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అలా చేయకుంటే వారిపై చట్టప్రకారం ముందుకెళ్తానని తేల్చి చెప్పారు. అసత్య ఆరోపణలని గతంలో మాదిరి ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. నిరాధార ఆరోపణలు చేసేవారు మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.వైకాపా హయాంలో విద్యాశాఖను నాశనం చేశారు. గతంలో విద్యాశాఖ మంత్రి ఏం చేశారో మాకు తెలియదు. ప్రభుత్వ బడుల్లో ఎంతమంది చదువుతున్నారో తెలుసుకునేందుకు వందరోజులు పట్టిందని మంత్రి లోకేశ్ అన్నారు.రాష్ట్రంలోని 80శాతం మంది పాఠశాల విద్యార్థులకు కిట్‌లు అందించామని లోకేశ్ తెలిపారు. స్కూళ్లు తెరిచిన మొదటి రోజే విద్యార్థులకు అందించాం. మిగిలిన 20శాతం మందికి ఈనెల 20వ తేదీ లోపు అందిస్తాం. ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం ఇస్తాం. కొందరి ఖాతాలు యాక్టివ్ లేక నిధులు తిరిగి వచ్చాయి. ఆయా ఖాతాలు యాక్టివ్ చేసుకోవాలని తల్లులను కోరుతున్నాం. ఖాతాలు యాక్టివ్ అయ్యాక తల్లికి వందనం నగదు వేస్తాం. మధ్యాహ్న భోజనంలో సన్న బియ్యం ఇవ్వాలని నిర్ణయించాం. 9,600 పాఠశాలల్లో వన్ క్లాస్- వన్ టీచర్ మోడల్ తీసుకొచ్చాం. ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ అంటే ఏంటో ఏడాదిలో చూపిస్తాం. ప్రభుత్వ పాఠశాలలు అన్నింటికీ ఉచిత కరెంట్ ఇస్తున్నాం. సోమవారం నాటికి ఉపాధ్యాయుల బదిలీలు పూర్తి చేస్తాం. మెగా డీఎస్సీ నియామక పక్రియ జరుగుతోంది. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల సంఖ్య పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ప్రభుత్వ బడుల్లో నాణ్యత పెంచాలనేదే మా లక్ష్యం అన్నారు. అంగన్వాడీ పిల్లలకు తల్లికి వందనం వర్తించదు.

# జపాన్ పర్యటనకు ముగ్గురు తెలంగాణ విద్యార్థులు ఎంపిక



**హైదరాబాద్, జూన్ 13 ప్రజావినికిడి, :**
జాతీయ స్థాయి సైన్స్ పరిశోధనల్లో సత్తా చాటిన ముగ్గురు తెలంగాణ విద్యార్థులు జపాన్ పర్యటనకు ఎంపికయ్యారు. జాతీయ స్థాయిలో మొత్తం 54 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. వారిలో నారాయణపేట గురుకుల పాఠశాల విద్యార్థి ఏ.శివారెడ్డి, మంచిర్యాల జిల్లా శ్రీచైతన్య పాఠశాల విద్యార్థిని సాయి శ్రీవల్లి, కరీంనగర్ జిల్లా పరమిత హెరిటేజ్ స్కూల్ విద్యార్థిని శుభశ్రీ సాహు ఉన్నారు. వీరు ఈనెల 15 నుంచి 21 వరకు జపాన్‌లో పర్యటించనున్నారు. భారత్‌లోని యువ ఆవిష్కర్తలను ప్రోత్సహించాలన్న లక్ష్యంతో జపాన్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఏజెన్సీ (జెఎసటీ) ఈ కార్యక్రమాన్ని 2016 నుంచి నిర్వహిస్తోంది. ఇప్పటివరకు తెలంగాణ నుంచి 21 మంది విద్యార్థులు జపాన్‌లో పర్యటించారని రాష్ట్ర విద్యా పరిశోధన, శిక్షణ మండలి (ఎస్‌సీఈఆర్‌టీ) సంచాలకులు జి.రమేశ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# కొమ్మినేనికి బెయిల్.. చంద్రబాబుకు చెంపపెట్టు

**అమరావతి, జూన్ 13 ప్రజావినికిడి, :** నిరంకు శంగా, అప్రజాస్వామికంగా, అరాచకంగా వ్యవ హరిస్తున్న.. ఎపి సిఎం చంద్రబాబు నాయుడుకు సుప్రీం కోర్టు గట్టిగా బుద్ధి చెప్పిందని వైసిపి అధినేత జగన్ మోహన్ రెడ్డి అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సీనియర్ జర్నలిస్టు కెఎస్ఆర్ ను వెంటనే విడుదల చేయాలన్న సుప్రీంకోర్టు ఆదేశాలు చంద్రబాబుకు చెంపపెట్టు వంటిదని అన్నారు. ప్రాథమిక హక్కులకు, స్వేచ్ఛకు..తీవ్ర భంగకర మని కోర్టు చెప్పడం ముదాహం అని జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. అమరావతి నిర్మాణం పేరిట వేల కోట్ల అవినీతి నుంచి, తన పాలనా వైఫల్యాల నుంచి, క్షీణించిన లా అండ్ ఆర్డర్ పరిస్థితులపై తీవ్రంగా చర్చ జరుగుతున్న నేపథ్యంలో ప్రజల దృష్టిని మళ్లించడానికి తన ఎల్లో ముఠాతో కలిసి చంద్రబాబు కృత్రిమ వివాదాన్ని సృష్టించారు. అబద్ధాలు, మోసాలతో కూడిన పాలననుంచి మళ్లించడానికి, తాను వ్యాఖ్యలను కొమ్మినేనికి ఆపాదించి, దానిచుట్టూ తన ఎల్లో గ్యాంగ్‌ద్వారా పథకం ప్రకారం విషప్రచారం చేయించారు. వాటిని పట్టుకుని రాష్ట్రవ్యాప్తంగా రౌడీయిజం చేశారు, ఆస్తులను ధ్వంసం చేశారు. మహిళల నిరసన పేరుతో ఒక ముసుగు వేసుకుని సాక్షి మీడియా యూనిట్ ఆఫీసుల మీద, కార్యాలయాలమీద అరా చకంగా దాడు లు చేయించారు. మీడియా స్వేచ్ఛను, ప్రజాస్వా మ్యాన్ని కాలరాశారు. చంద్రబాబు తన



తప్పును తెలుసుకోకుండా ఇంకా ఆ వ్యాఖ్యలను వైఎస్సార్‌సీపీకి, సాక్షి మీడియాకు ఆపాది స్తూ జుగుప్సాకరంగా నిన్న మాట్లాడ్డంతోనే ఆయన రాజకీయ లబ్ధికోసం ఈ కుట్రపన్నారని అర్థం అవుతోంది. విశ్లేషకుడు వ్యాఖ్యలతో యాంకర్‌గా వ్యవహరించిన కొమ్మినేనికి ఏం సంబంధం అంటూ? ఇవాళ సుప్రీంకోర్టు ఇచ్చిన ఆర్డర్ చంద్రబాబు కుట్రను బద్దలు చేసింది, ఎండగట్టింది. ఆంధ్రప్రదేశ్‌లో అక్రమ అరెస్టుల అంశం మరోసారి దేశం దృష్టికి వెళ్లింది. వక్రీక రణలు, అబద్ధాలు ఎల్లకాలం చెల్లుబాటు- కావు'అని ట్వీట్‌లో పేర్కొన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఎన్‌హెచ్ 65 విస్తరణ

## - భాగస్వామ్య పక్షాల అభిప్రాయాలతో తుది డీపీఆర్ -- విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)

**విజయవాడ జూన్ 13 ప్రజావినికిడి, :**
విజయవాడ – హైదరాబాద్ సెక్షన్ లో జాతీయ రహదారి ఎన్‌హెచ్ 65ను ఆరు లైన్ల రహదారిగా విస్తరణలో భాగంగా భవిష్యత్తులో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా తుది డీపీఆర్‌ను పక్కాగా రూపొందించాలని పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ అధికారులకు సూచించారు.
నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో హైదరాబాద్ – విజయవాడ ఎన్ హెచ్ 65 రహదారిని భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఆరు లైన్లుగా విస్తరించే ప్రాజెక్టుకు సంబంధించి శుక్రవారం నగరంలోని కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ఎన్ హెచ్ఏఐ, రెవెన్యూ, ఆర్ అండ్ బి, నగరపాలక సంస్థ తదితర శాఖలతో ఐకాన్స్ ఇంజనీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ రూపొందించిన సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్)ను భాగస్వామ్య పక్షాలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ మాట్లాడుతూ హైదరాబాదు నుండి విజయవాడ సెక్షన్ లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలను కలుపుతూ 226 కిలోమీటర్ల మేర ఎన్ హెచ్ 65 రహదారిని ఆరు లైన్ల రహదారిగా విస్తరించడం శుభపరిణామన్నారు. అయితే ప్రాజెక్టు రూపొందించడంలో అన్ని శాఖల సలహాలు సూచనలను పరిగణలోకి తీసుకోవాలన్నారు. భవిష్యత్తులో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ప్రాజెక్ట్ రిపోర్ట్ పక్కాగా ఉండాలన్నారు. ప్రస్తుత ట్రాఫిక్ సమస్యను, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని విస్తరణలో అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలలో ప్రధాన వాణిజ్య, పరిశ్రమ కేంద్రాలు, వ్యవసాయ క్షేత్రాలు ఎక్కువగా ఉండటంతో వ్యాపార వాణిజ్య కూడల్లుగా





ప్రసిద్ధి చెందుతున్నాయన్నారు. ఎన్ హెచ్ 65 రహదారిలోని తెలంగాణ రాష్ట్రం మందోళ్ళ గూడెం గ్రామం నుండి ప్రారంభమై ప్రధానంగా చౌటుప్పల్, చిట్యాల, నార్కెట్ పల్లి, నకిరేకల్, సూర్యారావుపేట, కోదాడ మీదుగా నందిగామ, కీసర, పరిటాల, మూలపాడు, ఇబ్రహీంపట్నం నుండి గుంటుపల్లి విలేజ్ వరకు 266 కిలోమీటర్లను ఆరు లైన్ల రహదారిగా విస్తరించనున్నారన్నారు. తరచూ ప్రమాదాలు జరిగే గుర్తించిన ప్రాంతాల్లోని బ్లాక్ స్పాట్స్ వద్ద విస్తరణలో మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అవసరమైన చోట మేజర్, మైనర్, వంతెనలు, అండర్ పాస్ లు, రైల్వే క్రాసింగ్ వద్ద రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణాలు టోల్ ప్లాజాలు, బస్ బే, ట్రక్ లేబైలు తదితర నిర్మాణాలలో సంబంధిత శాఖలను ముందుగా సంప్రదించి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలన్నారు. ఇబ్రహీంపట్నం నుండి గొల్లపూడి వరకు హెవీ ట్రాఫిక్ ను దృష్టిలో పెట్టుకొని విస్తరణ ఉండాలన్నారు. బెంజ్ సర్కిల్ నుండి ఆటోనగర్ వరకు డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండడంతో వర్షపు నీరు రహదారులపై ప్రవహించడాన్ని తక్షణమే పరిష్కరించి తగు చర్యలు తీసుకోవాలని ఎన్ హెచ్ ఏ ఐ అధికారులను పార్లమెంట్ సభ్యులు ఆదేశించారు. నోవాటెల్ హోటల్ వద్ద సర్వీస్ రోడ్డుకు అలైన్మెంట్ పూర్తయిందని, నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులకు పొజిషన్ హ్యాండ్ ఓవర్ చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మాట్లాడుతూ ఆరు లైన్ల రహదారి విస్తరణలో సంబంధిత శాఖల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా డీపీఆర్ రూపొందించడం జరిగిందన్నారు. శాఖల సమన్వయంతో విస్తరణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. విస్తరణకు అవసరమైన భూసేకరణకు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ, విజయవాడ మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ర, డిఆర్ఓ ఎం.లక్ష్మీనరసింహం, శాసనసభ్యులు గద్దె రామ్మోహన్, శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), వసంత కృష్ణ ప్రసాద్, తంగిరాల సౌమ్య, డిసిపి ట్రాఫిక్ ఎం. కృష్ణమూర్తి నాయుడు. యన్ హెచ్ ఎఐ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎం.విద్యాసాగర్, నందిగామ ఆర్‌డీవో కె.బాలకృష్ణ,ఆర్ అండ్ బి ఎస్ఈ జీబీ భాస్కరరావు, సంబంధిత మండలాల తహసిల్దార్లు ఉన్నారు.

# వారంలో సర్పంచ్ ఎన్నికలకు నోటిఫికేషన్

## : మంత్రి ధనసరి సీతక్క




**పెద్దపల్లి జూన్ 13 ప్రజావినికిడి, :**
లోకల్ బాడీ ఎన్నికలపై మంత్రి సీతక్క క్లారిటీ ఇచ్చారు. వారం రోజుల్లో పంచాయతీ ఎన్నికలకు నోటిఫికేషన్ వస్తుందని చెప్పారు. మహబూబాబాద్ పర్యటనలో ఉన్న సీతక్క ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని పార్టీ కార్యకర్తలకు సూచించారు. రెండు మూడు రోజుల్లో రైతులకు రైతు భరోసా డబ్బులిస్తామని చెప్పారు. ఇప్పటికే సర్పంచ్ ఎన్నికలకు సర్వం సిద్ధం చేస్తున్నారు అధికారులు. నోటిఫికేషన్ వచ్చిన నెలరోజుల లోపే ఎన్నికలను పూర్తి చేసేలా ప్లాన్ చేస్తోంది ప్రభుత్వం.గ్రామ పంచాయతీల పాలకవర్గాల గడువు గతేడాది ఫిబ్రవరిలోనే ముగియగా దాదాపు ఏడాదిన్నరగా ఎన్నికలు జరగకపోవడంతో కేంద్రం నుంచి వచ్చే 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.1,600 కోట్లకు పైగా ఆగిపోయాయి. పాలకవర్గాలు ఎన్నికైతేనే ఈ నిధులు వస్తాయి. ఇక మండల పరిషత్, జిల్లా పరిషత్ పాలకవర్గాల గడువు గతేడాది జులై మొదటి వారంలో.. మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల గడువు ఏప్రిల్ లోనే ముగిశాయి.ముఖ్యంగా సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, ఎంపీపీ లాంటి పదవులు దక్కితే పార్టీ మరింత బలపడుతుందని కాంగ్రె స్ పెద్దలు భావిస్తున్నారు. ఈ పరిస్థితులన్నింటి నేపథ్యంలో.. జులైలో స్థానిక ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతున్నట్లు తెలుస్తున్నది.వాస్తవానికి పంచాయతీ ఎన్నికలను గతేడాదే నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం భావించింది. కానీ, అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాకే ఎన్నికలకు వెళ్లాలని నిర్ణయించింది. ఇందుకోసం సమగ్ర కుల గణన సర్వే చేపట్టింది. అనంతరం బీసీలకు విద్య, ఉద్యోగాలు స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్లను కల్పించే బిల్లులను అసెంబ్లీలో ప్రవేశపెట్టి, ఆమోదించింది




# బెజవాడలో ఆర్బీఐ ప్రాంతీయ కార్యాలయం రెడీ

విజయవాడ, **జూన్ 13 ప్రజావినికిడి, :** రాష్ట్రంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) ప్రాంతీయ కార్యాలయం ఏర్పాటుకు సర్వం సిద్ధమైంది. విజయవాడలోని పోలీసు కంట్రోల్ రూం వద్ద నూతనంగా నిర్మించిన స్టాలిన్ సెంట్రల్ భవనంలో ఏర్పాటు చేసిన ఆర్బీఐ ప్రాంతీయ కార్యాలయాన్ని ఈ నెల 16న ఆర్బీఐ డిప్యూటీ గవర్నర్ టి రబిశంకర్ ప్రారంభించనున్నారు. ఈ మేరకు ఏర్పాట్లు చేస్తున్నారు. దేశంలో మొత్తం 19 రాష్ట్రాల్లో ఆర్బీఐ ప్రాంతీయ కార్యాలయాలు ఉన్నాయి. కొత్తగా 20వ ప్రాంతీయ కార్యాలయం విజయవాడ స్టాలిన్ సెంట్రల్ కాంప్లెక్స్‌లో కొలువుదీరనుంది. ఇప్పటికే ఈ భవనంలో ఆడిట్ జనరల్ కార్యాలయం ఉంది.

# తప్పులు కప్పిపుచ్చుకునేందుకు బురదజల్లే యత్నం

**మచిలీపట్టణం జూన్ 13 ప్రజావినికిడి, :** :చేసిన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు బురదజల్లే కార్యక్రమాలకు మాజీమంత్రి పేర్ని నాని పాల్పడుతున్నాడని మంత్రి కొల్లు రవీంద్ర విమర్శి ంచారు. ఎన్నికల్లో తన కొడుకుని గెలిపించు కోవడం కోసం పడరానిపాట్లు పడి, చేయరాని తప్పులు చేశారని ఎద్దేవా చేశారు. మాజీ మంత్రి పేర్ని నాని నకిలీ పట్టాల వ్యవహారంపై మంత్రి కొల్లు రవీంద్ర షాకింగ్ కామెంట్స్ చేశారు. పేర్ని నానికి మతిభ్రమించిందని ఆరోపించారు. అరెస్ట్ భయంతో పిచ్చి పిచ్చిగా మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇలాంటి నేతలను ఎందరినో చరిత్రలో చూశామని.. అవాకులు చవాకులు పేలిన చాలమంది నేతలు కాలగర్భంలో కలిసిపో యారని ఆక్షేపించారు. దొంగ పట్టాలు సృష్టించి అమాయక పేద ప్రజలకు పంచి పెట్టి మోసం చేశారని మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజమెత్తారు. ఆనాడు తహసీల్దార్ కార్యాలయంలో అర్ధరాత్రి పూట దొంగ పట్టాలు తయారు చేయడాన్ని తాము రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నామని అన్నారు. స్ట్రీట్ ఫీల్డ్ పేరుతో పట్టాలు ఇచ్చి పేదలను మోసం చేశారని మండిపడ్డారు. నాడు పేర్ని నాని ఇచ్చిన దొంగ పట్టాలపై విచారణ జరుగుతుంటే గజ గజ వణికిపోతున్నాడని సెటైర్లు గుప్పించారు. తండ్రీ కొడుకులు ఇద్దరూ పారిపోయి హైకోర్టుకు వెళ్లి ముందస్తు బెయిల్ పిటీషన్లు వేశారని మంత్రి కొల్లు రవీంద్ర చెప్పారు. ఎన్నికల కోడ్ వచ్చే వరకు తహసీల్దార్‌గా సునీల్ ఉన్నారని చెబుతున్నావ్.. ఎక్కడ ఉన్నారో చెప్పాలని మంత్రి కొల్లు రవీంద్ర సవాల్ విసిరారు. కోడ్ వచ్చిన సమయంలో




సునీల్ అనపర్తిలో ఉన్నారని గుర్తుచేశారు. పేర్ని నానికి ఆయన భార్య మీద అంత ప్రేమ ఉంటే పేదల బియ్యం బొక్కేవారా అని ప్రశ్నల వర్షం కురిపించారు. పేర్ని నాని గోడౌన్ నుంచి కాకినాడ పోర్టుకు వెళ్లిన ప్రతి లారీ సీసీ ఫుటేజ్ టోల్ గేట్ల దగ్గర సీసీ కెమెరాల్లో రికార్డ్ అయ్యాయని తెలిపారు. న్యాయాధికారి ఆదేశాలతోనే పేర్ని నాని భార్యను విచారించారని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ప్రెస్‌మీట్‌లు పెట్టి ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్న పేర్ని నానిని చూసి రాష్ట్ర ప్రజలంతా ఒక బఫూన్‌లా చూస్తున్నారు. నీలాంటి వాళ్లు రాజకీయాల్లో అనర్హులు.. నీపై అనర్హత వేటు- వేయాలి. గతంలో 6400 టిడ్కో ఇళ్లు కడితే పేదలు ఇవ్వడానికి మీకెందుకు మనసు రాలేదు.. ఇళ్ల స్థలాల పేరుతో భూములు కొని కమీషన్లకు పాల్పడ్డాడు. గ్రామాల్లో స్మశానాలను సైతం కాజేశారు. మెడికల్ కాలేజ్ భూముల కొనుగోళ్లలో అవినీతి జరిగిందని కాగ్ మొట్టికాయలు వేయడం నిజం కాదా..? గిలకలదిండిలో సీఆర్జెడ్ భూములిస్తే పట్టాలు రావని ఆ నాడు మేము పోరాడం. కలెక్టర్‌ని నకిలీ పట్టాల విషయంలో కోర్టు మెట్లు- ఎక్కే పరిస్థితి తీసుకొచ్చావ్.. ఆ నాడు నేను పోరాట ఫలితంగానే నువ్వు అక్కడి పేదలకు భూములు కొని ఇచ్చారు.. ఆ భూముల కొనుగోళ్లలోనూ కమిషన్లు కొట్టు-కున్నారు. బందరుకోటలో గతంలో నువ్వు ఇచ్చిన దేవనబోయిన రాము భూములకు ఇప్పటికీ పట్టాలు రాని పరిస్థితి.. బందరు పోర్టును నేనే కట్టా.. నేనే కట్టా అంటు-న్నావ్..నాడు మేం చేసిన ఉద్యమ ఫలితమే బందర్ పోర్టు. 2006లో బందర్ పోర్టును రాజశేఖరరెడ్డి గోగులేరుకు తరలిస్తే నాకు అభ్యంతరం లేదని సంతకం పెట్టిన వ్యక్తివి నువ్వు.. ఆ తర్వాత మేం చేసిన ప్రజా ఉద్యమానికి దిగి వచ్చి మా అమ్మ మీద ఒట్టు-.. పెదపట్నంలోనే పోర్టు అన్న వ్యక్తివి కూడా నువ్వే.. 2014 ఎన్నికల్లో పోర్టు పనులు ప్రారంభించకపోతే కోనేరుసెంటర్‌లో మోకాళ్లపై నిలబడి ముక్కును నేలకు రాసి రాజకీయ సన్యాసం తీసుకుంటానన్న వ్యక్తి నువ్వు కాదా’ అని మంత్రి కొల్లు రవీంద్ర ప్రశ్నల వర్షం కురిపించారు. గత టీడీపీ ప్రభుత్వం 2014లో వచ్చిన తర్వాత ల్యాండ్ పూలింగ్, ల్యాండ్ పర్చేజింగ్, భూసేకరణ పాలసీల కింద భూములు సేకరించాం. మంగినపూడి బీచ్‌ను పర్యాటకంగా తీర్చిదిద్దేందుకు బీచ్ ఫెస్టివల్ నిర్వహించాం. మచిలీపట్నం అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నాం’ అని మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు.

# ఇరాన్‌పై ‘ఆపరేషన్ రైజింగ్ లయన్’ చేపట్టిన ఇజ్రాయెల్

## మొదటి రోజు దాడుల్లోనే ఇరాన్ ఉన్నత సైనికాధికారులు, కీలక సైంటిస్టులను కడతేర్చిన ఇజ్రాయెల్

**అణు కేంద్రాలు, సైనిక స్థావరాలే లక్ష్యంగా దాడులు**
**ఇరాన్ ఆర్మీ చీఫ్ సహా పలువురు కీలక సైనికాధికారుల మృతి**
**ఆరుగురు ప్రముఖ అణు శాస్త్రవేత్తలు కూడా హతం**
**ఇరాన్, ఇజ్రాయెల్ గగనతలంపై విమాన సర్వీసుల దారి మళ్లింపు**
**తీవ్ర పరిణామాలుంటాయని ఇరాన్ సుప్రీం లీడర్ హెచ్చరిక**



మధ్యప్రాచ్యంలో ఇప్పటికే నెలకొన్న ఉద్రిక్తతలు శుక్రవారం మరింత తీవ్రరూపం దాల్చాయి. ఇజ్రాయెల్ చేపట్టిన ‘ఆపరేషన్ రైజింగ్ లయన్’ పేరుతో జరిపిన భీకర దాడుల్లో ఇరాన్‌కు చెందిన పలువురు అత్యున్నత సైనికాధికారులు, కీలక అణు శాస్త్రవేత్తలు మరణించారు. ఈ ఘటనతో ఇరు దేశాల మధ్య వైరం తారాస్థాయికి చేరింది.

‘ఆపరేషన్ రైజింగ్ లయన్’ వివరాలు

శుక్రవారం తెల్లవారుజామున ఇజ్రాయెల్ ‘ఆపరేషన్ రైజింగ్ లయన్’ను ప్రారంభించింది. ఇందులో భాగంగా ఇరాన్ వ్యాప్తంగా ఉన్న అణు కేంద్రాలు, సైనిక స్థావరాలపై దాడులు జరిపినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా, ఇరాన్ ప్రధాన యురేనియం శుద్ధి కేంద్రమైన నతాన్జ్‌లో పలు భారీ పేలుళ్లు సంభవించినట్లు ఇరాన్ మీడియా వర్గాలు, ప్రత్యక్ష సాక్షులు వెల్లడించారు. ఈ దాడుల నేపథ్యంలో ఇరాన్ నుంచి ప్రతీకార దాడులు జరగవచ్చనే ఆందోళనతో ఇజ్రాయెల్ దేశవ్యాప్తంగా అత్యవసర పరిస్థితిని ప్రకటించి, తమ సైనిక బలగాలను మోహరించింది.

మృతి చెందిన ఇరాన్ ఉన్నతాధికారులు

ఇజ్రాయెల్ జరిపిన ఈ దాడుల్లో ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) కమాండర్-ఇన్-చీఫ్ జనరల్ హొస్సేన్ సలామీ మరణించారు. 2019లో సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ చేత నియమితుడైన సలామీ, టెహ్రాన్‌లోని ఐఆర్‌జీసీ ప్రధాన కార్యాలయంపై జరిగిన దాడిలో ప్రాణాలు కోల్పోయినట్లు తెలిసింది.
ఈ దాడుల్లో మరణించిన వారిలో ఇరాన్ అత్యున్నత సైనికాధికారి, సాయుధ దళాల చీఫ్ ఆఫ్ స్టాఫ్ మేజర్ జనరల్ మొహమ్మద్ బఘేరి కూడా ఉన్నారు. సైనిక అధికార క్రమంలో సుప్రీం లీడర్ తర్వాత బఘేరి రెండవ స్థానంలో ఉండేవారు. మరో కీలక వ్యక్తి, ఖతమ్ అల్-అన్బియా రాష్ట్ర ప్రధాన కార్యాలయానికి నేతృత్వం వహిస్తున్న జనరల్ ఘోలం అలీ రషీద్ కూడా ఈ దాడుల్లో మరణించినట్లు సమాచారం. సుప్రీం లీడర్ సలహాదారు, ఐఆర్‌జీసీ మాజీ కమాండర్ అలీ షమా?నీ ఈ దాడిలో తీవ్రంగా గాయపడినట్లు ఇరాన్ స్థానిక వార్తా సంస్థలు నివేదించాయి.

అణు శాస్త్రవేత్తల మరణం

ఇజ్రాయెల్ దాడులు ఇరాన్ అణు కార్యక్రమాన్ని కూడా లక్ష్యంగా చేసుకున్నాయి. ఈ దాడుల్లో ఆరుగురు ప్రముఖ అణు శాస్త్రవేత్తలు మరణించారు. వారిలో అబ్దొల్‌హమీద్ మినౌచెహ్ర్, అహ్మద్‌రెజా జోల్ఫఘరీ, అమీర్‌హొస్సేన్ ఫెక్షీ, మొతాలెబ్లిజాదే, మొహమ్మద్ మెహదీ తెహ్రాంచీ, ఫెరీదౌన్ అబ్బాసీ ఉన్నారు.

వేల కిలోమీటర్ల ఆవల నుంచి గురితప్పకుండా...!

వేల కిలోమీటర్ల ఆవల నుంచి కూడా ఇజ్రాయెల్ గురితప్పకుండా లక్ష్యాలను ఛేదించిన తీరు అచ్చెరువొందిస్తోంది. అపార్ట్ మెంట్లలో నివసిస్తున్న సైనికాధికారులు, సైంటిస్టులను అత్యంత కచ్చితత్వంతో హతమార్చినట్టు తెలుస్తోంది. అదే అపార్ట్ మెంట్లలో సాధారణ పౌరులు కూడా ఉంటున్నప్పటికీ, వారికి ఎలాంటి హాని జరగకుండా, టార్గెట్లను ఫినిష్ చేయడం ఇజ్రాయెల్ డిఫెన్స్ టెక్నాలజీకి అద్దం పడుతోంది. ఈ మేరకు కొన్ని ఫొటోలు ఇంటర్నెట్లో వైరల్ అవుతున్నాయి.

ఇరాన్ ప్రతిస్పందన, అంతర్జాతీయ పరిణామాలు

ఇజ్రాయెల్ చర్యలను ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ తీవ్రంగా ఖండించారు. ఇజ్రాయెల్ దుర్మార్గమైన, రక్తపాత చర్యలకు పాల్పడిందని, ఇరాన్‌పై జరిగిన ఈ నేరానికి తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు.
ఈ దాడుల నేపథ్యంలో తక్షణ అంతర్జాతీయ స్పందనలు వెల్లువెత్తాయి. పలు విమానయాన సంస్థలు ఇజ్రాయెల్, ఇరాన్, ఇరాక్, జోర్డాన్ గగనతలాలపై విమాన సర్వీసులను దారి మళ్లించాయి. ఈ ఘటనతో పశ్చిమాసియాలో యుద్ధ వాతావరణం నెలకొంది, భవిష్యత్ పరిణామాలు ఎలా ఉంటాయోనన్న ఆందోళన వ్యక్తమవుతోంది.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# సౌతాఫ్రికా ముందు 282 పరుగుల టార్గెట్

## ఆస్ట్రేలియా రెండవ ఇన్నింగ్స్ లో 207 పరుగులకు ఆలౌట్

క్రికెట్ అభిమానుల ఉత్కంఠను తారాస్థాయికి చేర్చిన ఐసీసీ ప్రపంచ టెస్ట్ ఛాంపియన్ షిప్ (%ఔజ%) ఫైనల్ 2025లో, దక్షిణాఫ్రికాకు ఆస్ట్రేలియా 282 పరుగుల విజయ లక్ష్యాన్ని నిర్దేశించింది. లార్డ్స్‌లోని బౌలర్‌లకు స్వర్గధామమైన పిచ్‌పై ఈ లక్ష్యం దక్షిణాఫ్రికాకు ఒక సవాలుగా మారనుంది. ఆస్ట్రేలియా తమ రెండవ ఇన్నింగ్స్ లో 207 పరుగులకు ఆలౌట్ కావడంతో, మొదటి ఇన్నింగ్స్ ఆధిక్యం 74 పరుగులతో కలిపి మొత్తం 281 పరుగుల ఆధిక్యాన్ని సంపాదించుకుంది. మ్యాచ్ మొదటి రెండు రోజులు బౌలర్లదే ఆధిపత్యం. ఇరు జట్ల బ్యాటర్లు పరుగులు చేయడానికి తీవ్రంగా శ్రమించారు. దక్షిణాఫ్రికా మొదటి ఇన్నింగ్స్ లో 138 పరుగులకు ఆలౌట్ కాగా, ఆస్ట్రేలియా 212 పరుగులు చేసింది. ఆస్ట్రేలియా రెండవ ఇన్నింగ్స్ లో కూడా టాప్ ఆర్డర్ తడబడినప్పటికీ, మిచెల్ స్టార్క్ (58), జోష్ హేజెల్ వుడ్ (17) చివరి వికెట్ కు విలువైన భాగస్వామ్యం నెలకొల్పి ఆస్ట్రేలియాను గౌరవప్రదమైన స్థితికి చేర్చారు. లార్డ్స్ లో 250కి పైగా పరుగుల లక్ష్యాన్ని ఛేదించడం టెస్ట్ చరిత్రలో కేవలం మూడు సార్లు మాత్రమే సాధ్యమైంది. 1984లో వెస్టిండీస్ 344 పరుగులను, 2004లో ఇంగ్లాండ్ 282 పరుగులను, 2022లో ఇంగ్లాండ్ 277 పరుగులను విజయవంతంగా ఛేదించాయి. ఈ గణాంకాలు దక్షిణాఫ్రికా ముందున్న సవాలును స్పష్టంగా తెలియజేస్తున్నాయి. అయితే, ఈ డబ్ల్యూటీసీ ఫైనల్ లో ఏ క్షణంలోనైనా మ్యాచ్ స్వరూపం మారే అవకాశం ఉంది. పిచ్ ఇంకా బౌలర్లకు అనుకూలంగా ఉన్నప్పటికీ, నాలుగవ ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ చేయడానికి కొంత తేలికపడే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. దక్షిణాఫ్రికా బ్యాటర్లు ఈ కఠినమైన లక్ష్యాన్ని ఛేదించి చరిత్ర సృష్టిస్తారా, లేదా ఆస్ట్రేలియా తమ బౌలింగ్ పదునుతో డబ్ల్యూటీసీ టైటిల్‌ను నిలబెట్టుకుంటుందా అనేది చూడాలి. తొలి రోజు తరహాలోనే రెండో రోజు కూడా బౌలర్ల హవానే నడిచింది. మొత్తం 14 వికెట్లు నేలకూలాయి. అంతకుముందు 43/4 ఓవర్‌నైట్ స్కోర్‌తో రెండో రోజు ఆటను ప్రారంభించిన సౌతాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 138 పరుగులకే కుప్పకూలింది. డేవిడ్ బెడింగ్‌హమ్(111 బంతుల్లో 6 ఫోర్లతో 45), టెంబా బవుమా(84 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 36) టాప్ స్కోరర్లుగా నిలిచారు. ఈ ఇద్దరూ ఐదో వికెట్‌కు 64 పరుగులు జోడించారు. ఆసీస్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్(6/28) ఆరు వికెట్లతో సౌతాఫ్రికా పతనాన్ని శాసించాడు. కమిన్స్‌కు తోడుగా మిచెల్ స్టార్క్(2/41) రెండు వికెట్లు తీయగా..జోష్ హాజెల్ వుడ్(1/27)కు ఓ వికెట్ దక్కింది. వర్షం అంతరాయం కలిగించడం సౌతాఫ్రికా కొంపముంచింది. వర్షం అనంతరం పిచ్ కండిషన్స్ బౌలింగ్‌కు అనుకూలంగా మారడంతో సౌతాఫ్రికా బ్యాటర్లు పెవిలియన్‌కు క్యూ కట్టారు. ఆసీస్ రెండో ఇన్నింగ్స్‌లోనూ సఫారీ బౌలర్లు నిప్పులు చెరిగారు. దాంతో ఉస్మాన్ ఖవాజా(6), కామెరూన్ గ్రీన్(0), స్టీవ్ స్మిత్(13), ట్రావిస్ హెడ్(9), బ్యూ వెబ్‌స్టర్(9), ప్యాట్ కమిన్స్(6) తీవ్రంగా నిరాశపరిచారు. మిచెల్ స్టార్క్ సాయంతో అలెక్స్ క్యారీ పోరాడాడు. ఈ జోడీని విడదిసే అవకాశాలను సౌతాఫ్రికా చేజార్చుకుంది. డీఆర్‌ఎస్‌లను వృథా చేసుకోవడంతో పాటు స్టార్క్ ఇచ్చిన క్యాచ్‌లను అందుకోలేకపోయింది. దాంతో ఆసీస్ గౌరవప్రదమైన స్కోర్ అందుకుంది. ఈ మ్యాచ్‌లో సౌతాఫ్రికా విజయం సాధించాలంటే అద్భుతం జరగాలి. తొలి ఇన్నింగ్స్‌లో 200 పరుగులు చేయలేకపోయినా.. సౌతాఫ్రికా రెండో ఇన్నింగ్స్‌లో 200 ప్లస్ లక్ష్యాన్ని అందుకోవడం కష్టమనే చెప్పాలి.

.........



# పసిడి పట్టేసింది

## షూటింగ్ వరల్డ్‌కప్‌లో సురుచి సంచలనం

మ్యూనిచ్ (జర్మనీ): భారత యువ షూటర్ సురుచి సింగ్ మరోసారి సంచలన ప్రదర్శనతో ఆకట్టుకుంది. 19 ఏళ్ల ఈ హరియాణా స్టార్ ఈ ఏడాది వరుసగా మూడోసారి ఐఎసఎసఎఫ్ వరల్డ్‌కప్‌లో వ్యక్తిగత స్వర్ణం కొల్లగొట్టింది. శుక్రవారం ఇక్కడ జరిగిన మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఫైనల్లో సురుచి 241.9 పాయింట్లు స్కోరు చేసి చాంపియన్‌గా నిలిచింది. పారిస్ ఒలింపిక్స్ రన్నరప్, ఫ్రాన్స్ షూటర్ కామిల్లె (241.7) రజతానికి, చైనాకు చెందిన యావో కియాన్‌గ్జువాన్ (221.7) కాంస్యానికి పరిమితమయ్యారు. ప్రస్తుత వరల్డ్ కప్‌లో భారత్‌కిదే తొలి పసిడి పతకం. ఇప్పటికే అంజుమ్, సిఫ్ట్ కౌర్ కాంస్యాలు నెగ్గారు. ఇక.. ఈ ఏడాది ఆరంభంలో బ్యూనస్ ఎయిర్స్, లిమా వేదికల్లో జరిగిన వరల్డ్ కప్‌లలో 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ వ్యక్తిగత విభాగంలో సురుచి రెండు స్వర్ణాలు నెగ్గిన సంగతి తెలిసిందే.



# అభిమానుల నుంచి అలాంటి ప్రేమ నాకెప్పుడూ దక్కలేదు : నొవాక్ జకోవిచ్



%రోజర్ ఫెడరర్, రఫెల్ నడాల్ లాగా తనకు ప్రేక్షకుల ప్రేమాభిమానాలు దక్కలేదని టెన్నిస్ స్టార్ నొవాక్ జకోవిచ్ అన్నారు. తానెప్పుడూ టెన్నిస్ ప్రపంచంలో ఫెడరర్, నడాల్ తరువాతి స్థానంలోనే ఉండిపోయానని అన్నారు. నడాల్, ఫెడరర్, జకోవిచ్‌ను టెన్నిస్ దిగ్గజ త్రయంగా పిలుస్తారు. వయసులో జకోవిచ్ నాడాల్ కన్నా ఏడాది, ఫెడరర్ కన్నా ఐదేళ్లు చిన్న. అయితే, ఆటలో మాత్రం ఇద్దరినీ అనేక సందర్భాల్లో అధిగమించాడు. నడాల్, ఫెడరర్ నెలకొల్పిన పలు రికార్డులను బద్దలుకొట్టాడు. 2011లో తొలిసారిగా టాప్ పొజిషన్‌లోకి వచ్చాడు.

ఆటలో మంచి నైపుణ్యం కనబరిచినా కూడా జనాల అభిమానం మాత్రం పొందలేకపోయిన విషయాన్ని జకోవిచ్ అంగీకరించాడు. తల్లిదండ్రుల ప్రేమను పొందలేని సంతానంగా భావించేవాడినని అన్నారు. తన ప్రవర్తన తీరు మార్చుకుంటే జనాల అభిమానం లభిస్తుందేమో అని కూడా అనిపించేదని అన్నాడు. 'తల్లిదండ్రులకు అక్కర్లేని పిల్లాడిలా అనిపించేది. నా తీరు కూడా అందుకుతగ్గట్టే ఉండేది. బహుశా నా తీరు మార్చుకుంటే అభిమానుల ప్రేమ దక్కుతుందని భావించి అలాగే చేశా. కానీ ఫెడరర్, నడాల్‌కు దక్కిన ప్రేమాభిమానాలు నాకు దక్కలేదు. ఓ తక్కవ స్థాయి వ్యక్తి క్రీడలోకి వచ్చాడని అనుకున్నారు. కానీ నేను నెం.1 అవుతా అని గట్టిగా చెప్పా. ఇది ఎందుకో ఎవరికీ నచ్చలేదు' అని జకోవిచ్ అన్నారు.

క్రీడలో తన ప్రత్యర్థులకు అపాయం తలపెట్టాలని తనకు ఎప్పుడూ ఉండదని జకోవిచ్ అన్నాడు. వారిపై ద్వేషం, ఆటలో పైచేయి కోసం ఏదైనా చేయాలని కూడా తాను అనుకోనని అన్నాడు.

క్రీడాకారులుగా తాము గెలుపు కోసం పోరాడతామని, ఆ సమయంలో ప్రతిభ కనబరిచిన వారే విజేతగా నిలుస్తారని అన్నారు. తనకు ఫెడరర్, నడాల్ అంటే గౌరవమేనని అన్నాడు. అయితే, నడాల్‌తో మరింత సఖ్యతగా ఉండేవాడినని తెలిపాడు.

# అందరి దృష్టి భారత బ్యాటింగ్ లైనప్ పైనే..

## ఇంగ్లాండ్ తో 20 నుంచి లీడ్స్ లో తొలి టెస్ట్



ప్రపంచ టెస్టు చాంపియన్ షిప్ 2025-27 సైకిల్ ను ఈసారి విదేశాల్లో భారత్ ప్రారంభించబోతోంది. ఐదు టెస్టుల సిరీస్ తో ప్రతిష్టాత్మక పోరును మొదలు పెట్టనుంది. ఇంగ్లాండ్ తో ఈనెల 20 నుంచి లీడ్స్ మైదానంలో జరిగే తొలి టెస్టు ద్వారా చాలెంజింగ్ టెస్ట్ సిరీస్ ప్రారంభమవుతుంది. ఇక ఈ సారి దిగ్గజాలు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ లేకుండానే టీమిండియా ఈ టూర్ చేస్తోంది. పేపర్ పై అంత అనుభవం లేకుండా కనిపిస్తున్న భారత జట్టులో ప్రతిభకు కొదువలేదు. ఇప్పటికే దేశవాళీతోపాటు వివిధర రకాల ఎన్నో మ్యాచ్ ల్లో రాణించిన అనుభవం భారత్ సొంతం. అయితే ఈ సిరీస్ లో అందరి దృష్టి భారత బ్యాటింగ్ లైనప్ పైనే ఉంది. సరికొత్తగా ప్రారంభం కాబోతున్న ఈ లైనప్ లో ఎవరెవరు ఆడాలో, ఇప్పటికే పలువురు దిగ్గజాలు సూచనలు చేశారు. తాజాగా మాజీ క్రికెటర్ రాబిన్ ఊతప్ప.. ఇంగ్లాండ్ లో బరిలోకి దిగబోయే భారత బ్యాటింగ్ లైనప్ పై వ్యాఖ్యానించాడు. ఒక ఒపెనర్ గా యశస్వి జైస్వాల్ ఖాయం కాగా, ప్రస్తుత టూర్లో సత్తా చాటిన సీనియర్ బ్యాటర్ లోకేశ్ రాహుల్ ను జైస్వాల్ కు తోడుగా ఓపెనింగ్ చేయించాలని సూచిస్తున్నాడు. ప్రస్తుత టూర్లో ప్రాక్టీస్ మ్యాచ్ ల్లో ఒక సెంచరీ, ఫిఫ్టీతో సత్తా చాటాడు. అలాగే గతంలో ఇంగ్లాండ్ తోపాటు ఆసీస్ లోనూ రాణించిన అనుభవం అతని సొంతమని చెప్పాడు. ఇక నెంబర్ త్రీలో ఐపీఎల్లో విశేషంగా రాణించిన సాయి సుదర్శన్ ను తీసుకోవాలని సూచిస్తున్నాడు. దీంతో టాప్ త్రీ బలంగా ఉంటుందని పేర్కొన్నాడు. ఇక నాలుగో నెంబర్లో కెప్టెన్ శుభమాన్ గిల్, ఐదో స్థానంలో అనుభవం గల కరుణ్ నాయర్ ను ఆడించాలని సూచించాడు. అప్పుడే బ్యాటింగ్ లో స్థిరత్వం ఉంటుందని పేర్కొన్నాడు. ఇక ఆరో నెంబర్లో డాషింగ్ వికెట్ కీపర్ రిషబ్ పంత్ ను బరిలోకి దించాలని పేర్కొన్నాడు. ఇక ఏడో స్థానంలో తెలుగు కుర్రాడు నితీశ్ కుమార్ రెడ్డిని ఆడించాలని సూచించాడు. పేస్ బౌలింగ్ ఆల్ రౌండర్ గా ఆడిస్తే, అటు నాలుగో పేసర్ గానూ, ఇటు బ్యాటింగ్ లోనూ డెప్త్ ఉంటుందని పేర్కొన్నాడు. ఎనిమిదో స్థానంలో వెటరన్ స్పిన్ ఆల్ రౌండర్ రవీంద్ర జడేజాను ఆడించాలని సూచించాడు. దీంతో కుల్దీప్ యాదవ్ ను పక్కన పెట్టాలని పేర్కొన్నాడు. ఇక పేస్ బాధ్యతలను జస్ ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్, ప్రసిధ్ కృష్ణలకు అప్పగించాలని, వీరికి తోడుగా నాలుగో పేసర్ గా నితీశ్ ఉంటాడని పేర్కొన్నాడు. ఇంగ్లాండ్ పరిస్థితులకు ఇదే బెస్ట్ బ్యాటింగ్ లైనప్ అని విశ్వాసం వ్యక్తం చేశాడు. తాజా లైనప్ తో జట్టు సమతూకంతో ఉందని వ్యాఖ్యానించాడు. ఏదేమైనా అటు కోచ్ గౌతం గంభీర్, ఇటు కెప్టెన్ గిల్ ఆలోచలకు తగిన ప్లేయింగ్ లెవన్ ఏ విధంగా ఉంటుందో తెలియాలంటే మరో వారం రోజులు ఆగక తప్పని పరిస్థితి నెలకొంది.

## ఇంగ్లాండ్ పర్యటన నుంచి వెనుదిరిగిన గంభీర్

టీమ్‌ఇండియా ప్రస్తుతం ఇంగ్లాండ్ పర్యటనలో ఉంది. ఈ టూర్?లో ప్రత్యర్థి ఇంగ్లాండ్?తో భారత్ ఐదు టెస్టు మ్యాచ్?ల సిరీస్ ఆడనుంది. జూన్ 20న తొలి మ్యాచ్ ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ నేతృత్వంలో భారత జట్టు నెట్స్?లో తీవ్రంగా శ్రమిస్తోంది. శుక్రవారం ఇంగ్లాండ్?తో ఇన్?ట్రా స్క్వాడ్ మ్యాచ్ కూడా ఆడాల్సి ఉంది.ఈ పరిస్థితుల్లో హెడ్ కోచ్ గంభీర్ శుక్రవారం భారత్?కు బయల్దేరాడు. ఫ్యామిలీ ఎమర్జెన్సీ కారణంగా ఇంగ్లాండ్ పర్యటన నుంచి మధ్యలోనే వచ్చేస్తున్నట్లు క్రీడా వర్గాలు తెలిపాయి. 'ఫ్యామిలీ ఎమర్జెన్సీ కారణంగా, భారత్ హెడ్ కోచ్ గంభీర్ ఇంగ్లాండ్ టూర్ నుంచి భారత్?కు తిరిగి వచ్చేస్తున్నాడు' అని క్రీడా వర్గాలు మీడియాకు వెల్లడించాయి. కాగా, టీమ్‌ఇండియా ఆటగాళ్లతోపాటు గంభీర్ ఇటీవల ఇంగ్లాండ్?కు బయల్దేరాడు. షెడ్యూల్ ప్రకారం అతడు సిరీస్ ముగిసే దాకా అక్కడే ఉండాలి. కానీ, వ్యక్తిగత కారణాల వల్ల ఇంతలోనే గంభీర్ తిరుగు ప్రయాణం అయ్యాడు.అయితే రోహిత్, విరాట్ రిటైర్మెంట్ అవ్వడం వల్ల సీనియర్లు లేకుండానే యువ కెప్టెన్ గిల్ సారథ్యంలో భారత్ ఈ సిరీస్ ఆడనుంది. ఈ నేపథ్యంలో గంభీర్ కూడా తిరిగి వస్తుండడం జట్టు ప్రదర్శనపై ప్రభావం చూపే ఛాన్స్ ఉంది.భారత టెస్టు జట్టు : శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రిషబ్ పంత్ (వైస్ కెప్టెన్), యశస్వీ జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, అభిమన్యు ఈశ్వరన్, కరుణ్ నాయర్, నితీష్ రెడ్డి, రవీంద్ర జడేజా, ధ్రువ్ జురెల్, వాషింగ్టన్ సుందర్, శార్దూల్ ఠాకూర్, బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, కుల్దీప్ యాదవ్భారత్‌తో తొలి టెస్టుకు ఇంగ్లాండ్ జట్టు : షోయబ్ బషీర్, జాకబ్ బెథెల్, హ్యారీ బ్రూక్, బ్రైడన్ కార్సే, సామ్ కుక్, జాక్ క్రాలే, బెన్ డకెట్, జామీ ఓవర్‌టన్, ఆలీ పోప్, జో రూట్, జామీ స్మిత్ (వికెట్), బెన్ స్టోక్స్ (కెప్టెన్), జోష్ టోక్స్, క్రిస్



# రామాయణ్‌ను వదిలేసుకున్న ప్రియాంక

## శూర్పణఖగా రకుల్!



ప్రస్తుతం తెరకెక్కుతున్న భారీ బడ్జెట్ చిత్రాల్లో రామాయణ్ ఒకటి. రణ్‌బీర్ కపూర్ రాముడిగా, సౌత్ స్టార్ హీరోయిన్ సాయిపల్లవి సీతగా నటిస్తోంది. కన్నడ స్టార్ యశ్ రావణుడి పాత్ర పోషిస్తున్నాడు. నితేశ్ తివారీ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా షూటింగ్ ఇదివరకే మొదలైంది. వచ్చే ఏడాది దీపావళికి తొలి భాగాన్ని, 2027లో రెండో భాగాన్ని రిలీజ్ చేయాలని మేకర్స్ ఆలోచిస్తున్నారు.

**ప్రియాంక అవుట్**

తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఓ ఆసక్తికర విషయం ఫిల్మీదునియాలో చక్కర్లు కొడుతోంది. రావణుడి చెల్లెలు శూర్పణఖ పాత్ర కోసం స్టార్ హీరోయిన్లను సంప్రదించారట! మొదట ఈ అవకాశం గ్లోబల్ బ్యూటీ ప్రియాంక చోప్రాను వరించిందట. కానీ, తన చేతిలో ఉన్న ?ప్రాజెక్టులతో ఆమె ఫుల్ బిజీగా ఉందట. దీంతో రామాయణ్ చిత్రయూనిట్.. ప్రియాంకను వదిలేసి రకుల్ ప్రీత్ సింగ్‌ను శూర్పణఖ పాత్ర కోసం సంప్రదించినట్లు తెలుస్తోంది. ఇంత పెద్ద ప్రాజెక్టులో భాగం కావడం కంటే సంతోషం ఇంకేముంటుందని రకుల్ వెంటనే రామాయణ్‌కు ఓకే చెప్పినట్లు భోగట్టా!

రామాయణ్..

ఈ క్రమంలో ఆమెకు లుక్ టెస్ట్ చేసేందుకు సిద్ధమవుతున్నారని సమాచారం. మరి ఇదెంతవరకు నిజమన్నది తెలియాల్సి ఉంది. రామాయణ్ విషయానికి వస్తే సన్నీ డియోల్ హనుమంతుడిగా, లారా దత్తా కైకేయిగా కనిపించనున్నారు. ఇక ప్రియాంక చోప్రా.. ప్రస్తుతం రాజమౌళి- మహేశ్‌బాబు (%టూవీదీ%29) సినిమాతో బిజీగా ఉంది. అటు రకుల్.. చివరగా మేరే హజ్బెండ్ కీ బీవీ మూవీలో కనిపించింది. ప్రస్తుతం ఇండియన్ 3, దేదే ప్యార్ దే 2 చిత్రాల్లో నటిస్తోంది.

# ఒక వ్యక్తి వల్ల మాత్రమే తాను ఇబ్బంది ఎదుర్కొన్నా..



దక్షిణాదిలో తాను క్యాస్టింగ్ కౌచ్ ఎదుర్కొన్నట్లు గతంలో చెప్పిన మాటలు నిజమేనని మరోసారి 'దంగల్' నటి ఫాతిమా పేర్కొంది. కానీ, తను చేసిన వ్యాఖ్యలను కొందరు తప్పుగా అర్థం చేసుకున్నారని తెలిపింది. ఒక వ్యక్తి వల్ల మాత్రమే తాను ఇబ్బంది ఎదుర్కొన్నానని క్లారిటీ ఇచ్చింది. అతను ఒక ఏజెంట్ కావచ్చు లేదా చిన్న నిర్మాత కావచ్చని చెప్పింది. కానీ, దక్షిణాది చిత్ర పరిశ్రమ మొత్తాన్ని తాను తప్పుపట్టలేదని స్పష్టత ఇచ్చింది. ఒకరి గురించి చెప్పిన మాటలను కొందరు అదేపనిగా అక్కడి పరిశ్రమ మొత్తాన్ని ఆపాదిస్తూ ప్రచారం చేయడం చాలా తప్పని పేర్కొంది. ' కాస్టింగ్ కౌచ్ అనేది ప్రతి పరిశ్రమలో ఉంది. అనేక రంగాలలో కూడా ఇలాంటి వాతావరణమే ఉంది. దారి వెంట వెళ్తున్న ఒక స్త్రీని అదేపనిగా చూస్తూ ఆమెను తప్పుగ చూసే వారు ఎందరో ఉన్నారు. వాటిని దాటుకుని నేటి మహిళ ముందుకు వెళ్తుంది.' అని ఆమె చెప్పింది. అమిర్ ఖాన్ నటించిన దంగల్ మూవీతో నటి ఫాతిమాకు మంచి గుర్తింపు వచ్చింది. గీతా ఫోగట్ పాత్రలో ఆమె అదరగొట్టేసింది. 2015లో ఆమె తెలుగులో నటించిన 'నువ్వు నేను ఒకటవుదాం' చిత్రం విడుదలైంది. ఆ మూవీ తర్వాత మరో సినిమా చేస్తున్న క్రమంలోనే ఒక నిర్మాత నుంచి కాస్టింగ్ కౌచ్ ఎదుర్కొన్నట్లు గతంలో ఇలా చెప్పింది. ' హైదరాబాద్‌లో నేను చిన్నస్థాయి నిర్మాతలను కలుసుకున్నాను. ఒక హొటల్‌లో దిగాను. ఆ నిర్మాతలు కాస్టింగ్ కౌచ్ గురించి నాతో మాట్లాడారు.

# కుబేర ప్రీ రిలీజ్ ఈవెంట్ వాయిదా



చిత్రం ప్రీ రిలీజ్ తాజాగా వాయిదా పడింది. త్వరలోనే కొత్త తేదీని ప్రకటిస్తామని మేకర్స్ ప్రకటించారు. శేఖర్ కమ్ముల దర్శకత్వంలో తమిళ నటుడు ధనుష్, టాలీవుడ్ నటుడు నాగార్జున, రష్మిక మందన్నా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం కుబేర తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో మల్టీ లింగ్వల్ ప్రాజెక్ట్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమాను శ్రీ వెంకటేశ్వర సినిమాస్ అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్లపై సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్మోహన్ రావు నిర్మిస్తున్నారు. ఈ చిత్రం జూన్ 20, 2025న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా వరుస ప్రమోషన్స్ నిర్వహిస్తుంది చిత్రయూనిట్. ఇందులో భాగంగానే నేడు ప్రీ రిలీజ్ ఈవెంట్‌తో పాటు ట్రైలర్ లాంఛ్ చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేసుకున్నారు. అయితే ఈ క్రమంలోనే గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో విమాన ప్రమాదం జరుగడంతో 241 మంది మరణించారు. దీంతో వారికి నివాళులు అర్పిస్తూ.. ప్రీ రిలీజ్ వేడుకను వాయిదా వేసుకుంది చిత్రయూనిట్. త్వరలోనే కొత్త తేదీతో ముందుకు రాబోతున్నట్లు ప్రకటించింది.

# మూడు రోజుల ముందే ఇలా జరిగిందేంటి?



ప్రభాస్ 'రాజాసాబ్' సినిమా టీజర్.. ఈ నెల 16న రిలీజ్ చేస్తామని కొన్నిరోజుల క్రితం ప్రకటించారు. దీంతో అభిమానులు ఆత్రుతతో ఎదురుచూస్తున్నారు. సరిగ్గా ఇలాంటి సమయంలో అనుకోనిది జరిగింది. ఎవరో టీజర్‌ని లీక్ చేశారు. దీంతో ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియో క్లిప్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. దీంతో మూవీ టీమ్ అలెర్ట్ అయిపోయింది. హెచ్చరిస్తూ ట్వీట్ చేసింది. రాజాసాబ్ కంటెంట్ ఎవరి సోషల్ మీడియాలోనైనా కనిపిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. అలానే అకౌంట్ సస్పెండ్ చేస్తాం. అందరూ మాకు సహకరిస్తారని అనుకుంటున్నాం' అని మూవీ టీమ్ ట్వీట్ చేసింది. మారుతి దర్శకత్వం వహించిన ఈ సినిమాని ఈ ఏడాది డిసెంబరు 5న థియేటర్లలోకి తీసుకురాబోతున్నట్లు కొన్నిరోజుల క్రితమే అనౌన్స్ చేశారు. హారర్ కామెడీ బ్యాక్ డ్రాప్ స్టోరీతో తీస్తున్న ఈ సినిమాలో ప్రభాస్ సరసన మాళవిక మోహనన్, నిధి అగర్వాల్ నటించారు. సంజయ్ దత్ విలన్‌గా చేశాడు. తమన్ సంగీతమందించాడు. ఇప్పటికే చాన్నాళ్లుగా షూటింగ్ జరుపుకొంటున్న ఈ చిత్రంలో వీఎఫ్ఎక్స్ వర్క్ ఎక్కువగా ఉండటం వల్ల ఆలస్యమవుతున్నట్లు తెలుస్తోంది. మరో మూడు రోజుల్లో రాబోయే టీజర్‌తో మూవీ కంటెంట్ ఏంటనేది క్లారిటీ వస్తుంది




# ఓటీటీలోకి వచ్చేసిన 'రానా నాయుడు 2'

విక్టరీ వెంకటేష్, రానా దగ్గుబాటి ప్రధాన పాత్రల్లో నటించిన 'రానా నాయుడు' వెబ్ సిరీస్ సీజన్ 2 తాజాగా ఓటీటీలోకి వచ్చేసింది. తెలుగుతో పాటు హిందీ, తమిళ, కన్నడ, మలయాళ, ఇంగ్లీష్ భాషల్లో ప్రస్తుతం నెట్‌ఫ్లిక్స్ వేదికగా అందుబాటులో ఉంది. అమెరికన్ సిరీస్ రే డోనవన్‌కి రీమేక్‌గా వచ్చిన ఫస్ట్ సీజన్ మంచి విజయాన్ని అందుకుంది. దీంతో దీనికి కొనసాగింపుగా రెండో సీజన్‌ను తీసుకువచ్చారు మేకర్స్. కరణ్ అంశుమాన్, సుపర్ణ్ ఎస్. వర్మ సంయుక్తంగా దర్శకత్వం వహించిన ఈ వెబ్ సిరీస్‌లో సుర్వీన్ చావ్లా, సుశాంత్ సింగ్, అభిషేక్ బెనర్జీ, గౌరవ్ చోప్రా, ప్రియ బెనర్జీ, రాజేష్ జైస్ తదితరులు కీలక పాత్రల్లో నటించారు.



# 'కుబేరా' ప్రీ రిలీజ్ ఈవెంట్.. కొత్త డేట్ ఇదే.!

శేఖర్ కమ్ముల దర్శకత్వంలో తమిళ నటుడు ధనుష్, టాలీవుడ్ నటుడు నాగార్జున, రష్మిక మందన్నా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'కుబేర' పాన్ ఇండియా లెవల్లో తెరకెక్కుతున్న ఈ సినిమాను శ్రీ వెంకటేశ్వర సినిమాస్ అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్లపై సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్మోహన్ రావు నిర్మిస్తున్నారు. ఈ చిత్రం జూన్ 20, 2025న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అయితే ఈ మూవీ ప్రీ రిలీజ్ వేడుకను వాయిదా వేసిన విషయం తెలిసిందే. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో విమాన ప్రమాదం జరగడంతో ఈ వేడుకను వాయిదా వేసుకున్నారు మేకర్స్. తాజాగా ఈ వేడుకకి సంబంధించి కొత్త డేట్‌ని ప్రకటించారు. కుబేరా ప్రీ రిలీజ్ వేడుకను జూన్ 15న హైదరాబాద్‌లో గ్రాండ్‌గా నిర్వహించబోతున్నట్లు తెలిపారు. అలాగే ఈ మూవీ నుంచి రేపు ట్రైలర్‌ను విడుదల చేయనున్నట్లు చిత్రయూనిట్ ప్రకటించింది.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613